జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :71 పేజీలు 8 వెల : 5 ఆదివారం 23 నవంబర్ 2025






## పోలీసుల విచారణలో సహకరించని రవి

విదేశీ సంస్థలపై సంబంధాలపై మౌనం

మూడోరోజు ముగిసిన








# సేవే ధర్మం.. ప్రేమే మార్గం

తన సందేశాలతో బాబా పరివర్తన

లక్షల మందికి తాగునీటి వసతి సౌకర్యం

పేదలకు ఉచితంగా వైద్య సేవల కల్పన

సాయి శతజయంతి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు

సత్యసాయి బాబాతో తనకు మంచి అనుబంధం ఉందని సీఎం గుర్తుచేశారు. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారిని సత్యసాయి బాబా ట్రస్టు ఆదుకుంటోందని సీఎం పేర్కొన్నారు. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్టు అమలు చేసి చూపిస్తోందన్నారు. శాంతికి బ్రాండ్ అంబాసిడర్ లాగా సత్యసాయి బాబా నిలుస్తారని చెప్పకొచ్చారు.



## దక్షణ అండమాన్ మధ్యలో అల్పపీడనం

ఎపికి వాతావరణ శాఖ భారీ వర్ష సూచన

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



## హిడ్మా తదితరలు ఎన్‌కౌంటర్

నేడు భారత్ బంద్‌కు మావోయిస్టుల పిలుపు

అప్రమత్తం అయిన పోలీసులు

# ఐదేళ్లు నిద్రపోయి ఇప్పుడు లేచావా

ఆనాడు కృష్ణాజలాల గురించి తెలియదా

జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి నిమ్మల



పాలకొల్లు: కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట ప్రభుత్వ వాదనలపై జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఐదేళ్లపాటు ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు ఆయన ఎక్కడ నిద్రపోయారని ప్రశ్నించారు. జలవనరులపై ఇప్పుడు ప్రదర్శిస్తున్న కపట ప్రేమ అధికారంలో ఉన్నప్పుడు ఏమైందని మండిపడ్డారు. కేవలం రాజకీయంగా పబ్బం గడుపుకునే చర్య తప్ప మరోటి కాదన్నారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏపీ వాటాగా 512 టీఎంసీలు, తెలంగాణ వాటాగా 299 టీఎంసీలు వాడుకునే విధంగా రాష్ట్ర ప్రయోజనాల ను కాపాడింది చంద్రబాబేనని గుర్తు చేశారు. 2020 లో అక్టోబర్‌లో అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఏపీ ప్రాజెక్టుల నీటి వాడకంపై పునఃసమీక్ష చేయాలని అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ కోరారు. ఆ భేటీలో జగన్ మౌనంగా ఉండి రాష్ట్రానికి అన్యాయం చేశారు. కృష్ణా జలాల ట్రైబ్యునల్-2 గెజిట్ నోటిఫికేషన్ 2023లో విడుదలైంది. అంటే అపెక్స్ కౌన్సిల్ భేటీలో తీసుకున్న నిర్ణయం ఆమోదానికి మూడేళ్లు పట్టింది. భేటీ తర్వాత మూడేళ్లపాటు జగన్ పట్టించుకోలేదు. గెజిట్ నోటిఫికేషన్‌కు ముందే సుప్రీం కోర్టులో జగన్ ఎందుకు రిట్ పిటిషన్ దాఖలు చేయలేదన్నారు. 2023 అక్టోబర్ 6న గెజిట్ నోటిఫికేషన్ వచ్చిన రోజునే ప్రధానిని కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్లుతోందని

ఎందుకు అభ్యంతరం చెప్పలేదు? 2014-19 మధ్య కాలంలో రాయలసీమకు రూ.12 వేల కోట్లు ఖర్చు పెడితే.. 2019-24 మధ్య కాలంలో కేవలం 2వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి జగన్ దగా చేశారు. 5 ఏళ్లలో చేయలేని హంద్రీనీవా పనులకోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రూ.3860 కోట్లు ఖర్చు చేసింది. మండు వేసవిలోనూ రాయలసీమలోని జలాశయాలు జలకళతో ఉండటం చంద్రబాబు కృషికి నిదర్శనమని రామానాయుడు అన్నారు.




# స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ

# పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది






కవులు, కళాకారులతోనే తెలంగాణ సాకారం

ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు

చదువుకోని అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు

ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమసభలు లేవు

అందెశ్రీ సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

2లో..

బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచించింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు.




## అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

ఫల్మ్, మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా

అక్కినేని నాగార్జున దంపతుల పట్టుదలకు అభినందన




## అల్పపీడనంతో తెలంగాణకు వర్ష సూచన

# పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ



అమరావతి: విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ తర్వాత ప్రపంచమే మన వైపు చూస్తుంది అని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. సీఐఐ సమ్మిట్ తర్వాత ఆంధ్రపదేశ్ ప్రపంచంలోనే ప్రత్యేకంగా నిలిచింది.. వైసీపీ నేతలు రాష్ట్రంలో ఏం మాటాడు తున్నారో వాళ్లకే తెలియటం లేదు.. విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం వైసీపీ నేతలు ఏమి చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత విశాఖ ఉక్కు కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక

## సిఐఐ సమ్మిట్ తరవాత ప్రపంచంలో పెరిగిన ప్రాధాన్యం

పెట్టుబడిదారులు ఆంధ్రా వైపు చూస్తున్నారు

వైసిపి నేతలు ఏం మాట్లాడుతారో తెలియదు

మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు

నిధులు తీసుకొని వచ్చింది.. విశాఖ ఉక్కుకి సొంత గనులు లేవు.. యువ నేత నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో 20 లక్షలు ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నాం అన్నారు. గత ఐదేళ్లు ధాన్యం కొనుగోలు విషయంలో వైసీపీ ఏం చేసిందని మంత్రి శ్రీనివాసరావు అడిగారు. అయితే, నేడు 3 లక్షలు మెట్రిక్ టన్నులను ప్రభుత్వం కొలుగోలు చేసేందుకు నిర్ణయం తీసుకుందని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు తెలిపారు. రైతులకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా గన్నీ సంచులు తీసుకుంటే, వాళ్లకు డబ్బులను చెల్లిస్తున్నామన్నారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది రాకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది.. జిల్లాలో అనేక పరిశ్రమలు వస్తున్నాయి, త్వరలో భారీగా ఉద్యోగాలు రాబోతు న్నాయి.. అలాగే, త్వరలో విజయనగరంలో ఐటీ కంపెనీలు పెట్టబోతున్నారు.. రైతులు పండించిన వడ్లను రైస్ మిల్లుకు పంపించిన గంటల వ్యవధిలోనే అన్నదాతల అకౌంట్లో సొమ్ము జమ అవుతుంది అని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు వెల్లడించారు.

ఉదయం

# సేవే ధర్మం..ప్రేమే మార్గం



పుట్టపర్తి: సత్యసాయి బాబా తన సందేశాలతో చాలామందిలో పరివర్తన తెచ్చారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పుట్టపర్తిలో శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటి సమస్య లేకుండా బాబా అనేక ప్రాజెక్టులు నెలకొల్పారు. విరాళాల రూపంలో వచ్చిన నిధులను ప్రాజెక్టుల నిర్మాణానికి వినియోగించారు. అనేక గ్రామాల్లో లక్షల మందికి తాగునీరు అందించారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. సత్యసాయి ట్రస్టుకు లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి సత్యసాయి ఆచరించారు. భగవాన్ సాయి సిద్ధాంతం ప్రపంచమంతా వ్యాపించింది. దాన్ని మనమంతా అర్థం చేసుకోవాలని చంద్రబాబు అన్నారు. లవ్ ఆల్.. సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలని... ఎవ్వరినీ నొప్పించకూడదు అనేది సత్యసాయి బాబా సిద్ధాంతమని చంద్రబాబు నాయుడు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనే ఈ ఐదు సూత్రాలను సత్యసాయి బాబా చెప్పేవారని గుర్తు చేశారు. సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుందన్నారు. ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారన్నారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులను సమకూర్చారని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. ఇప్పటికీ అదే స్ఫూర్తిని సత్యసాయి బాబా భక్తులు కొనసాగించడం తనకు సంతోషాన్ని ఇస్తోందన్నారు. సత్యసాయి బాబాతో తనకు మంచి అనుబంధం ఉందని సీఎం గుర్తుచేశారు. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారిని సత్యసాయి బాబా ట్రస్టు ఆదుకుంటోందని సీఎం పేర్కొన్నారు. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్టు అమలు చేసి చూపిస్తోందన్నారు. శాంతికి బ్రాండ్ అంబాసిడర్ లాగా సత్యసాయి బాబా నిలుస్తారని చెప్పుకొచ్చారు.

7.50 లక్షల మంది వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్టు ద్వారా సేవలందించారని... ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదన్నారు. ఇవాళ సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఏమైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారన్నారు. ధనవంతులు, పెద్ద ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారన్నారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్‌లు సత్యసాయి బాబా ట్రస్టుకు ఉన్నాయన్నారు. భగవాన్ సత్యసాయి బాబా భక్తులు శాంతికి అంబాసిడర్లుగా నిలవాలని కోరారు. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రపతి ముర్ము జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది

హైదరాబాద్: తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు. అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ




పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు. ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా. అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు. గద్దర్, గోరేటి వెంకన్న వంటి ఉద్యమకారులు తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని రూపకల్పన చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన రావాలని అందె శ్రీ, గద్దర్ అన్న లాంటి వాళ్ళ స్ఫూర్తి తోనే ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నాం. వారి కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 9 మంది ఉద్యమ కారులను గుర్తించడం జరిగింది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఫ్యూచర్ సిటీలో వారి కుటుంబానికి ఇళ్లను నిర్మించి అండగా నిలుస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర తెలంగాణ ఉద్యమ కారులది. దేశంలో ఎస్సి వర్గీకరణ అమలు చేసిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానిది. వర్గీకరణ అనేది ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేలా ఉండాలి.. అలాగే సమాజాన్ని ముందుకు నడిపించాలానే ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రమంత్రి వర్గంలో దళితులకు పెద్ద పీట వేయడం అనేది సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకే నిర్ణయాలు తీసుకున్నాం.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## అల్పపీడనంతో తెలంగాణకు వర్ష సూచన

హైదరాబాద్: తెలంగాణలో రాగల రెండురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మలక్కా జలసంధిలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శనివారం ఉదయం 8.30 గంటలకు దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని వాతావరణశాఖ తెలిపింది. పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ తర్వాతి 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. పలుచోట్ల పొగమంచు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. సోమవారం సైతం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని వివరించింది. మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల పొడి వాతావరణం ఉంటుందని వివరించింది.

# దేశంలో పేలుళ్లకు జైషే కుట్రలు

న్యూఢిల్లీ: ఢిల్లీ పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమవుతున్న కొద్దీ పలు కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి. జైషే ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ దేశవ్యాప్తంగా దాడులకు 2023 నుంచి కుట్రలు పన్నుతున్నట్టు సమాచారం ఇప్పటికే వెలుగులోకి రాగా, ఢిల్లీ పేలుడు కేసులో నిందితులుగా ఉన్న డాక్టర్లే స్వయంగా సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్‌కు నిధులు సమకూర్చినట్టు తాజాగా వెలుగుచూసింది. కేసులో నిందితులైన డాక్టర్లంతా కలిసి రూ.26 లక్షలు సమకూర్చినట్టు తెలుస్తోంది. డాక్టర్ ముజమ్మిల్ రూ.5 లక్షలు, డాక్టర్ అదిల్ అహ్మద్ రాథర్ రూ.8 లక్షలు, డాక్టర్ ముఫర్ అహ్మత్ రాథర్ రూ.6 లక్షలు, డాక్టర్ ఉమర్ రూ.2 లక్షలు, డాక్టర్ షహీన్ సాహిద్ రూ.5 లక్షలు కంటిబ్యూట్ చేసినట్టు చెబుతున్నారు. పోగుచేసిన మొత్తం సొమ్మును పేలుడు సామగ్రిని సమకూర్చేందుకు డాక్టర్ ఉమర్‌కు వీరు అందజేశారని దర్యాప్తు అధికారుల సమాచారం. అమ్మోనియం నైట్రేట్, యూరియా, ఇతర కీలక సామగ్రిని డాక్టర్ ముజమ్మిల్ సేకరించాడు. రూ.3 లక్షలతో ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను కొనుగోలు చేశాడు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఫరీదాబాదాలోని రెండు మార్కెట్ల నుంచి కొన్నాడు. ఆ ఫెర్టిలైజర్‌ను పేలుడు పదార్థాలుగా డాక్టర్ ఉమర్ మహమ్మద్ మార్చాడు. పేలుడుకు అవసరమైన రసాయనాలు, రిమోట్లు, అవసరమైన పరికరాలను సమకూర్చే బాధ్యత డాక్టర్ ఉమర్ తీసుకున్నాడు. మరోవైపు, అల్-ఫయిదా యూనివర్శిటీ వ్యవహారంపై విస్తృతంగా జరిపిన ఇన్వెస్టిగేషన్‌లో ల్యాబ్ నుంచి స్టూడెంట్ ప్రాజెక్టుల పేరుతో పలు కెమికల్స్, గ్లాస్‌వేర్ చోరీ అయినట్టు తెలుస్తోంది.

అమ్మోనియం నైట్రేట్, టెస్టింగ్ కిట్లు మాయమైనట్టు గుర్తించారు. నిందితులు చిన్న చిన్న మొత్తాల్లో వీటిని బ్యాగులు, వాహనాల్లో యూనివర్శిటీ నుంచి తరలించినట్టు గుర్తించారు.

# దక్షణ అండమాన్ మధ్యలో అల్పపీడనం



అమరావతి: మలక్కా- దక్షిణ అండమాన్ సముద్రం మధ్య అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణించి ఈ నెల 24న ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వాయుగుండం మరింత బలపడే సూచనలు ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. 48 గంటల్లో రాయలసీమ, దక్షిణకోస్తాలో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కడప, జిల్లాల్లో తేలికపాటి వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇటీవల మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. అనేక జిల్లాల్లో వర్ష బీభత్సం కొనసాగింది. ఆ పరిస్థితులను నుంచి ప్రజలు కోలుకుంటున్న తరుణంలో మరోసారి వర్షాలు ఏపీని ముంచెత్తనున్నాయి. ఉపరితల ఆవర్తన ప్రభావంతో దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ ఈనెల 24 సోమవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తరువాత 48 గంటల్లో పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఈనెల 28 నుంచి డిసెంబర్ 1 వరకు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వర్షాలు రానున్న నేపథ్యంలో రైతులకు విపత్తుల నిర్వహణ సంస్థ పలు ముఖ్య సూచనలు చేసింది. ప్రస్తుతం వరి కోతలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో రైతులు వెంటనే కుప్పలు వేసుకోవాలని తెలిపింది. పండిన ధాన్యాన్ని వర్షంలో తడవకుండా సురక్షితంగా భద్రపరచుకోవాలని సూచించింది. ధాన్యం తడిసి రంగు మారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని పేర్కొంది. తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ సూచనలు చేసింది.

# అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

హైదరాబాద్:2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు.

మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో, అప్పటి నుండి అది హైదరాబాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్‌మార్క్‌లలో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ, సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాలలో ప్రపంచ స్థాయి చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో నాగార్జున అక్కినేని, అమల అక్కినేని విజన్ ను ఆయన అబినందించారు. అన్నపూర్ణ కళాశాల విద్యార్థులు రూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాలలో ఎందరో ప్రతిభావంతులు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కలవడానీకే ఇక్కడికి వచ్చానని అన్నారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ' నా తండ్రి తెలుగు చిత్ర పరిశ్రమను చెన్నై నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చినపుడు ఆయన విజన్ కు అనుగునంగా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించబడింది. నేడు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని అత్యుత్తమ సంస్థలలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటిగా నిలిచింది. అన్నపూర్ణ కళాశాల భవిష్యత్ కథకులను పెంపొందించాలనే తన కలను కొనసాగిస్తోంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ రోజు మా స్టూడియోస్ ను సందర్శించడం మాకు గౌరవంగా ఉంది. ప్రపంచ సినిమాలో తెలంగాణ వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మేము ఎప్పుడు రెడీగా ఉంటామమని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి అన్నపూర్ణ స్టూడియోస్, సౌండ్ / విజన్ భారతదేశంలో మొట్టమొదటి డాల్బీ ఫెసిలిటీ సినిమాను కూడా సందర్శించారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలు మరియు అత్యాధునిక సాంకేతికత వివరాలు అడిగి తెల్సుకుని నాగార్జునను మెచ్చుకున్నారు.

# 9మంది నాన్ కేడర్ ఎస్పీల బదిలీ

హైదరాబాద్: తెలంగాణలో తొమ్మిది మంది నాన్ క్యాడర్ ఎస్పీలను ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటెలిజెన్స్ ఎస్పీలుగా పీ కరుణాకర్, ఎస్వీఎన్ శివరామ్, ఆర్ జగదీశ్వర్‌రెడ్డిని బదిలీ చేసింది. సైబరాబాద్ ఎస్‌బీ డీజీపీగా వైవీఎస్ సుధీంద్ర, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా సాయిశ్రీ నియామకమయ్యారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీగా వి అరవింద్ బాబు, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా ధార కవిత, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా ఎం రవీందర్‌రెడ్డి, సీఐడీ ఎస్పీగా ఎన్ అశోక్ కుమార్ బదిలీ నియామకమయ్యారు. ఇదిలా ఉండగా శుక్రవారం ప్రభుత్వం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన విషయం తెలిసిందే. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఉన్నతాధికారుల బదిలీలు చేపట్టింది. 32 మంది అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎంబీఏ ఫలితాలు విడుదల

హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్), ఎంబీఏ (ఈవినింగ్) సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో మహిళలకు నాణ్యమైన చీరలు

మక్తల్: ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మక్తల్ పట్టణంలో మహిళలకు శనివారం ఇందిరమ్మ చీరలను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం మహిళలను నాణ్యమైన చీరలు అందజేస్తుం దన్నారు. ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. హాస్టల్ పిల్లలకు డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. డిసెంబర్ ఒకటిన రూ.4,500 కోట్ల బ్జడెట్‌తో మక్తల్- నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని వివరించారు. మక్తల్- నారాయణపేట 4 లేన్ ల రహదారికి, నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

**పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దింపింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వేషన్ల ఖరారు కోసం పంచాయతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది. పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. 50శాతం రిజర్వేషన్లు దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇదిలావుంటే వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాహపరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు.

# హిడ్మా తదితరలు ఎన్‌కౌంటర్

విజయవాడ: మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మాధ్వి హిడ్మా ఎన్‌కౌంటర్‌కి నిరసనగా ఆదివారం దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిస్తూ పార్టీ ప్రతినిధి అభయ్ ఒక ప్రకటన విడుదల చేశారు. దీంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన రాసిన లేఖలో.. నిరాయుధులైన హిడ్మా, అతడి భార్య రాజే సహా ఆరుగురు మావోయిస్టులను ఏపీ పోలీసులు విజయవాడలో అదుపులోకి తీసుకుని ఆ తరువాత మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో కాల్చి చంపి, దానిని ఎన్‌కౌంటర్‌గా చెప్పుకున్నారని ఆరోపించారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా చికిత్స కోసం విజయవాడకు వచ్చారని, విప్లవ ద్రోహి ఇచ్చిన సమాచారంతో ఎస్‌ఐబీ పోలీసులు అతన్ని పట్టుకుని.. 15న అరెస్ట్ చేసి, 18వ తేదీన హిడ్మాను బుటకపు ఎన్ కౌంటర్ చేశారని మావోయిస్ట్ పార్టీ ప్రతినిధి అభయ్ ఆరోపించారు. అలాగే,

ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆదివాసీ సంఘం సీనియర్ నాయకుడు మనీష్ కుంజా కూడా ఈ ఎన్‌కౌంటర్‌ను తీవ్రంగా ఖండించారు. తాడిమెట్ల, జీరంఘాట్ ఘటనల్లో మాధ్వి హిడ్మా ప్రమేయం లేదని పేర్కొన్నారు.

# పార్టీకి తెలయచేసి లొంగిపోయాం

హైదరాబాద్: మేం పార్టీకి చెప్పే లొంగిపోయామని మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు సాంబయ్య అలియాస్ ఆజాద్ తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టు పార్టీ పిలుపునిస్తుందని పేర్కొన్నారు. స్టేట్ కమిటీలో ఉన్న ఇంకా ఇద్దరు అగ్రనేతలు కూడా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. తామంతా జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని నిర్ణయం తీసుకున్నామని దండకారణ్యం స్పెషల్ జోన్ సభ్యుడు ఎర్రా తెలిపారు. మారుతున్న పరిస్థితుల్లో ఉద్యమాన్ని నడిపించడం కష్టమని పేర్కొన్నారు. మా ఆరోగ్య పరిస్థితులు కూడా సహకరించడం లేదని చెప్పారు. మిగతా మావోయిస్టులు కూడా లొంగిపోవడం మంచిదని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యాల సాంబయ్య అలియాస్ ఆజాద్, అప్పాసి నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్రా ఉన్నట్లు డీజీపీ తెలిపారు. మిగతా 34 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో 25 మంది మహిళలే ఉన్నట్లు తెలుస్తోంది. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, 9 మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు డీజీపీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు నగదుతోపాటు మరికొన్ని వెసులుబాట్లు కూడా కల్పిస్తామని చెప్పారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాసి నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉందని డీజీపీ తెలిపారు. వీరితో పాటు లొంగిపోయిన మావోయిస్టులు అందరిపైనా కలిపి మొత్తం 1.41 కోట్ల రివార్డు ఉందని పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని వారికే అప్పగిస్తామని చెప్పారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తామని తెలిపారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు ఉన్నారని.. వారు కూడా తొందరగా లొంగిపోవాలని పిలుపునిచ్చారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సిరివెళ్ల విద్యార్థులు.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల గ్రామంలో గల హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సిరివెళ్ల విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫరెడేషన్ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ జరిగిన జిల్లా స్థాయి బేస్బాల్ ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు 9వ తరగతి విద్యార్థిని రిహాన్ హుస్సేన్ ఏడవ తరగతి విద్యార్థిని అక్షర మహిన్ అదేవిధంగా ఏడవ తరగతి విద్యార్థిని సీమ సాఫ్ట్బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ నుండి నెల్లూరు ఒకటో తేదీ వరకు చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు షేక్షావలి తెలియజేశారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు కూరగాయలు పరిశీలించారు మెనూ ప్రకారం చికెన్, మటన్ కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులు పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు ఈ సందర్భంగా విద్యాలయం లో 6వ, 9 వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధపెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు తాము అనుకున్న ఉద్యోగాలు,ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**పీ హెచ్ సీ తనిఖీ**

బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు వసతులపై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

# తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ ఎం .రజిత**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**




శనివారం రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత. తెలంగాణ డయాగ్న స్టికె సెంటర్ ను, తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేశారు తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్లలో నిర్వహించే రక్త నమోనా పరీక్షలను, రిజిస్టర్ ను పరిశీలించి సరియైన రిపోర్టులు అందించి ప్రజల వ్యాధులను అరికట్టులలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. తంగళ్ళపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల రిజిస్టర్లను పరిశీలించి, చిన్నపిల్లల తల్లిదండ్రులకు వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించి పిల్లలకు సకాలంలో టీకాలు తీసుకొని వ్యాధి నిరోధక శక్తిని పెంపొందింప చేయవలసిందిగా మండల వైద్యాధికారి డాక్టర్ స్నేహ తొ పాటు వైద్య సిబ్బందికి సూచించారు

# సిమెంట్ నగర్ గ్రామానికి నీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే : కోట్ల



అధికారులు ప్రజా సమస్యలపై వెంటనే స్పందించండి: ఎమ్మెల్యే

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**

బేతంచర్ల మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో గత 15 సంవత్సరాలుగా నీటి సమస్య వెంటాడుతున్నాడంతో సిమెంట్ నగర్ గ్రామ ప్రజలు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో గ్రామ ప్రజలు డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ని కలిసి తమ సమస్యను వివరించడంతో స్పందించిన ఆయన వెంటనే అధికారులతో మాట్లాడి నీటి సమస్యకు పరిష్కారము ఏర్పాటు చేశారు. దీనిని శనివారం నాడు ప్రారంభించారు. అధికారులు ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారి సమస్యలను నెరవేర్చాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఇద్దరికీ కలిపి ఒకటే జీవో ఇస్తారేమో...!?






ఈ నెలాఖరులో రిటైర్ కాబోతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సర్వీసును మూడు నెలల పొడిగిస్తారని వార్తలు వస్తున్నాయి. ఆయన సర్వీసును పొడిగింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రానికి లేఖరాశారని తెలుస్తోంది. దీంతో..ఇప్పటి వరకూ ఆయన సర్వీసును పొడిగిస్తారా..? లేదా అనే దానిపై ఉన్న సందేహాలన్నీ తొలగిపోయాయి. విజయానందే మరో మూడు నెలలపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉండబోతున్నారని ముఖ్యమంత్రి లేఖతో స్పష్టమైంది. వాస్తవానికి ప్రధాని నరేంద్రమోడీకి ఇలా రిటైర్ అయిన ఐఏఎస్‌ల సర్వీసులను పొడిగించడం ఇష్టం లేదని గతంలో అనేక సందర్భాల్లో వెల్లడైంది. అయితే కేంద్ర ప్రభుత్వంలో కీలకమైన భాగస్వామిగా తెలుగుదేశం పార్టీ ఉండడంతో...దీని గురించి ఆయన పెద్దగా పట్టించుకోరని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అడిగినట్లు విజయానంద్‌కు సర్వీసు పొడిగింపు దక్కడం ఇక లాంఛనమే. కాగా..ప్రస్తుతం విజయానంద్ నిర్వహిస్తోన్న ఇందనశాఖ కార్యదర్శిగా కూడా ఆయనే కొనసాగుతారు. వాస్తవానికి విజయానంద్ సర్వీసును పొడిగించకుండా..ఆయనను ఇందనశాఖ కార్యదర్శిగా కొనసాగించాలనే ఆలోచన మొదట ప్రభుత్వ పెద్దల్లో ఉందట. అయితే..ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన వ్యక్తి..మరో సిఎస్ కింద పనిచేయడం సరికాదనే భావనతో. .విజయానంద్ సర్వీసును పొడిగించడానికి కారణమైందంటున్నారు. కాగా..గతంలోనే సీనియర్ ఐఏఎస్ సాయిప్రసాద్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి అప్పగిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారనే ప్రచారం ఉంది. అయితే..ఇప్పుడు విజయానంద్‌కు సర్వీసు పొడిగిస్తుండడంతో.. సాయిప్రసాద్ నొచ్చుకునే అవకాశం ఉంది. అయితే..ఆయన నొచ్చుకోకుండా ..ముందుగానే..ఆయనకు విజయానంద్ తరువాత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జీవో ఇస్తారనే ప్రచారం ఉంది.గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలానే ఇద్దరు సీనియర్ అధికారులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ పడడంతో..ఒకే జీవోలో ఇద్దరికీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ జీవో విడుదల చేశారు. అప్పట్లో అది అధికార వర్గాల్లో పెను సంచలనం సృష్టించింది. 2014-19 మధ్య చంద్రబాబు సిఎంగా ఉండగా..అప్పట్లో సీనియర్ ఐఏఎస్‌గా ఉన్న అజయ్‌కల్లంకు సిఎస్ పదవి ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారట. అయితే..అప్పట్లో సిఎంఓలో చక్రం తిప్పిన సతీష్‌చంద్ర దినేష్‌కుమార్‌కు ఆ పదవి ఇవ్వాలని ఒత్తిడి చేశారంటారు. సతీష్‌చంద్ర ఒత్తిడితో చంద్రబాబుకు ఏమి చేయాలో పాలుపోక తన హామీని నిలబెట్టుకోవడానికి అజయ్‌కల్లంను సిఎస్‌గా నియమిస్తూ..జీవో ఇస్తూనే..అదే జీవోలో నెల రోజుల తరువాత నుంచి దినేష్‌కుమార్ సిఎస్‌గా పనిచేస్తారంటూ జీవో ఇచ్చారు. అది అప్పట్లో వివాదాస్పదమైంది. తరువాత రోజుల్లో అజయ్‌కల్లం చంద్రబాబుపై వ్యతిరేకత వ్యక్తం చేయడానికి, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి దగ్గర కావడానికి ఇదో కారణమంటారు. తనకు ముందుగా ఇచ్చిన హామీ మేరకు సిఎస్ పదవి ఇచ్చి తరువాత మరో ఆరు నెలలు పొడిగింపు ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని, కానీ..తనకు నెలరోజులు మాత్రమే సిఎస్ పదవి ఇచ్చి..తనను అవమానించారని అజయ్‌కల్లం తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించారట. ఈ కోపంతోనే ఆయన జగన్ వద్దకు వెళ్లి చంద్రబాబు ప్రభుత్వంపై బురదచల్లారనే విమర్శలు ఉన్నాయి. అంతేనా... తరువాత కాలంలో..జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత తనకు అడ్డువచ్చిన సతీష్‌చంద్రను తీవ్రంగా అవమానించారంటారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ సలహాదారుగా ఆయన సచివాలయంలో చంద్రబాబు పాలనలో సిఎంఓ కార్యదర్శిగా సతీష్‌చంద్ర కూర్చునే రూమ్‌నే తీసుకుని..ఆ రూమ్ ముందే సతీష్‌చంద్రను నిలబెట్టి అవమానించారనే ప్రచారం ఉంది. వాస్తవానికి సతీష్‌చంద్రకు మంచి అధికారి అనే పేరుంది. ముఖ్యంగా టిడిపి నాయకుల్లో, కార్యకర్తల్లో, అభిమానుల్లో అలాంటి అధికారి ఇప్పుడు ఉంటే బాగుండు..అనే భావన ఉంది. అయితే..తనకు సిఎస్ పోస్టు నెలరోజులు మాత్రమే రావడానికి సతీష్‌చంద్రే కారణమనే దుగ్ధతో అజయ్‌కల్లం ఆయనను అవమానించారు. అయితే..మంచి వాడికి మంచే జరుగుతుందన్న నానుడి నిజం చేస్తూ..సతీష్‌చంద్ర రిటైర్ అయినా..జమ్మూ-కాశ్మీర్‌లో మంచి పోస్టులు వచ్చాయి. ఆయన మంచితనమే..ఆయనకు మేలు చేసిందనే భావన ఉంది. ఇదంతా ఇప్పుడు ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే..గతంలో చంద్రబాబు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల విషయంలో చేసిన తప్పును మళ్లీ చేస్తున్నారనే భావన వ్యక్తం అవుతోంది. ముందుగా సాయిప్రసాద్‌కు అవకాశం ఇస్తారనుకుంటే..ఆయనకు ఇవ్వకుండా విజయానంద్‌కు ఇచ్చారు. అయితే..ఆయన రిటైర్ అయిన తరువాత అయినా.. సాయి ప్రసాద్‌కు ఇస్తారనకుంటే.. ఇప్పుడూ..మళ్లీ పాతవిధంగానే చేస్తున్నారు. స్వంత సామాజిక వర్గ అధికారికి ఇలా అన్యాయం చేస్తున్నారనే భావన ఆ సామాజిక వర్గంలో వ్యక్తం అవుతోంది. కాగా..సాయిప్రసాద్‌కు సిఎస్ పోస్టు ఇవ్వకుంటే..రాజీనామా చేయాలని ఓ బిజెపి నేత సూచించారని, ఇప్పుడు ఆయన ఏమి చేస్తారో చూడాలి. సిఎస్ పోస్టు రాకుంటే..వెంటనే రాజీనామా చేయాలని, అలా చేస్తే..తన కంపెనీలో వెంటనే ఉద్యోగం ఇస్తానని కూడా ఈ నేత చెప్పారనే ప్రచారం ఉంది. మొత్తం మీద..ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల వ్యవహారంలో చంద్రబాబు పదే పదే తప్పులు చేస్తున్నారనిపిస్తోంది

# రైతులు పండించే పంటలకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యం

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, నవంబర్ 22 :-ఉదయం న్యూస్**

రైతులు పండించే పంటలకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు..శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో రైతులు పండించే పంటలకు మార్కెటింగ్ చేసే విధంగా కలెక్టర్ ట్రేడర్ లతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తూ, సాగు చేసిన పంటలకు సరైన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ట్రేడర్లను ఆదేశించారు.. రైతులు సాగు చేసిన పంటలను ట్రేడర్ లతో మ్యాపింగ్ చేసి రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.. రైతులకు న్యాయమైన ధర అందే విధంగా మార్కెటింగ్ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు.. కొనుగోలు కేంద్రాల్లో బరువు కొలిచే యంత్రాలలో ఎటువంటి అవినీతి జరగకుండా చూసుకోవాలని, అదే విధంగా రైతులకి కనీస మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ట్రేడర్ లను ఆదేశించారు.. జిల్లాలో రైతులు పండించే ప్రధాన పంటలకి మార్కెట్ లింకేజులు బలపరచాలన్నారు.. మార్కెట్ యార్డ్ లో శానిటేషన్ సక్రమంగా జరిగే విధంగా చూసుకోవాలని కలెక్టర్ మార్కెటింగ్ ఏడి ని ఆదేశించారు.. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి , ట్రేడర్ లు తదితరులు పాల్గొన్నారు..

# ఈ నెల 24 వ తేదీ నుండి 29 వ తేదీ వరకు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించాలి

**డిసెంబర్ 3 వ తేదీన రైతు సేవా కేంద్రం స్థాయిలో సమావేశాన్ని నిర్వహించాలిఇంటింటికీ వెళ్ళి రైతులకు పంచ సూత్రాల గురించి వివరించాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, నవంబర్ 22: ఉదయం న్యూస్**

ఈ నెల 24 వ తేదీ నుండి 29 వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది తో జిల్లా కలెక్టర్ జూమ్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతన్నా మీకోసం కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్ళి రైతులకు పంచ సూత్రాల గురించి వివరించాలన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు గురించి రైతులకు వివరించాలన్నారు..విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లేదా హార్టికల్చర్ అసిస్టెంట్ లేదా సెరికల్చర్ అసిస్టెంట్ టీం కు నాయకత్వం వహిస్తారని, టీమ్ లో ఫిషరీస్, ఎనర్జీ, అనిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్, వాటర్ యూజర్ అసోసియేషన్స్, పాక్స్ మెంబర్స్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొనాలన్నారు..రోజుకు ముగ్గురు రైతు కుటుంబాలను ఒక క్లస్టర్ గా చేసి రైతులతో మాట్లాడాలన్నారు.. అలా రోజుకు 30 క్లస్టర్స్ అంటే 90 రైతు కుటుంబాలను కవర్ చేయాలన్నారు. నీటి భద్రత లో భాగంగా భూగర్భజలాలు, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వల వివరాలతో పాటు సమర్థ నీటి నిర్వహణ వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలన్నారు. డిమాండ్ డ్రివెన్ అగ్రికల్చర్ లో భాగంగా వాణిజ్య, అంతర ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి సేద్యం గురించి చెప్పాలన్నారు.

# సుప్రీం తీర్పు...గవర్నర్ల వ్యవహారం !

పదవీ విరమణ చేయబోతున్న సమయంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బుధ, గురు వారాల్లో రెండు రాజ్యాంగ ధర్మాసనాలకు నేతృత్వం వహించి తీర్పులిచ్చారు. రాష్ట్రపతి న్యాయ సలహా కోరిన అంశంపై గురువారం ఏకాభిప్రాయంతో తీర్పు సంచలనంగానే పేర్కొనాలి. ఎందుకంటే తమిళనాడు కు సంబంధించిన పలు బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా తొక్కిపెడుతుండటంతో అక్కడి ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు గవర్నర్‌ను ఆదేశించింది. బిల్లులను తొక్కిపట్టే విధానాన్ని తప్పుబట్టింది. అయితే, గవర్నర్ మాత్రం బిల్లులను ఆమోదించలేదు. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ ఈ ఏడాది ఏప్రిల్ 8న సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ రాజ్యాంగ విరుద్ధంగా పది బిల్లులను నిరవధికంగా తొక్కిపట్టారని ప్రకటించింది. రాజ్యాంగ విధుల్లో విఫలయ్యారని, రాజ్యాంగబద్ధ పాలన కూలిపోయే పరిస్థితి కల్పించారని మండిపడింది. బిల్లులు తిప్పిపంపకుండా దగ్గర పెట్టుకోవడం కుదరదని చెప్పింది. తిప్పి పంపిన తర్వాత మళ్లీ శాసనసభ ఆమోదిస్తే గవర్నర్ ఆమోదించాల్సిందేనని స్పష్టం చేసింది. గవర్నర్‌కు పంపిన బిల్లులు ఆమోదం పొందినట్లుగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మే 13న రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టును 14 ప్రశ్నలతో న్యాయ సలహా కోరింది. వాటికి సుప్రీంకోర్టు గురువారం సమాధానం ఇచ్చింది. వాదనల సమయంలో ఏప్రిల్ 8 నాటి సుప్రీంకోర్టు తీర్పును తోసిపుచ్చే ఉద్దేశం లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పదేపదే చెప్పారు. గురువారం నాటి తీర్పు కాపీలోనూ... మరో తీర్పును తోసిపుచ్చేందుకు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సలహా కోరడాన్ని ఉపకరణంగా వాడటం కుదరదని పేర్కొంది. ప్రత్యేకించి కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు ఆయా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కొంత పెత్తనం చెలాయిస్తున్నారు. ప్రధానంగా బిల్లుల ఆమోదం విషయంలో వారు సకాలంలో నిర్ణయం తీసుకోవడం లేదు. లేదా తిప్పి పంపడం లేదు. ప్రధానంగా బెంగాల్, తమిళనాడు, తెలంగాణల్లో ఇలాంటి పరిస్థితులను చూశాం. అయితే రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదంలో గడువు విధించడం తగదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇటీవలే తేల్చిచెప్పింది. ఈ తీర్పుతో ఇప్పుడు గవర్నర్ల వద్ద బిల్లులు పెండింగ్‌లో ఉన్నా ప్రశ్నించే అవకాశం లేకుండా పోయింది. అలాగే బిల్లులను సకాలంలో పంపాలన్న నిబంధన లేకపోతే వారు రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చెలాయిస్తారని తమిళనాడు, బెంగాల్ తదితర రాష్ట్రలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ దీనిపై చర్చించాల్సి ఉంది. గవర్నర్లకు ఉండే వెసలుబాటులోనూ సమయాభావన ఉండాలన్న దానిపై చర్చించాలి. అవసరమైతే చట్టపరంగా మార్పులకు శ్రీకారం చుట్టాలి.అప్పుడే రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలకు ఆమోదం దక్కుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లుల ఆమోదంలో గవర్నర్ సొంత విచక్షణతో నిర్ణయం తీసుకోవచ్చని కూడా స్పష్టం చేసింది. అయితే, గవర్నర్ ఎటువంటి కారణం చెప్పకుండా నిరవధికంగా ఆలస్యం చేయడం తగదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చంద్రశేఖర్ సభ్యులుగా ఉన్న ధర్మాసనం అభిప్రాయ పడింది. అటువంటి సమయంలో సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవా లని గవర్నర్‌ను న్యాయస్థానం ఆదేశించవచ్చని చెప్పింది. రాష్ట్రాల శాసన సభలు ఆమోదించి పంపించిన బిల్లులకు గవర్నర్ సమ్మతి తెలిపే అంశానికి సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక నిర్ణయాన్ని వెలువరించింది. రాష్ట్రపతి, గవర్నర్లు తీసుకునే చర్యలు

న్యాయస్థానాల పరిశీలనకు అతీతం కాదని చెబుతూనే రాజ్యాంగ అధినేతలకు బిల్లుల ఆమోదం కోసం గడువు విధించడం సరైంది కాదని స్పష్టం చేసింది. రాష్ట్రపతి రాజ్యాంగాధినేత కావడం వల్ల కొంత ఆలోచన చేయవచ్చు. కానీ గవర్నర్లు ఈ విషయంలో కొంత రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎందుకంటే బిల్లులను తొక్కిపెట్టి కాలయాపన చేయడం వల్ల తీసుకోవాల్సిన నిర్ణయాలు ఆలస్యం అవుతున్నాయి. సుప్రీం తీర్పు తరవాత తమిళనాడు సిఎం స్టాలిన్ కూడా స్పందించారు. గవర్నర్లకు సమయం ఉండాలని, నిర్దేవజత గడువు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలన్నారు. ఇకపోతే గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయని సుప్రీంకోర్టు తెలిపింది. ఒక బిల్లు గవర్నర్ దగ్గరికి వచ్చినప్పుడు అన్నీ పరిశీలించి సమ్మతి తెలియ జేయడం లేదా ఏదైనా సహేతుకమైన కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం చేయాలి. లేదా బిల్లును తిరస్కరించి తిరిగి అసెంబ్లీకి పంపడం చేయాలి. కానీ చాలా సందర్భాల్లో అలా జరగడం లేదు. తమిళనాడు గవర్నర్ రవి ఇలాంటి నిబంధనలు పక్కన పెట్టారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న సమయంలో తమిళిసై సైతం ఇదే ధోరణితో ఉన్నారు. ప్రభుత్వాలు ఏదైనా నిర్ణయం తీసుకుంటే సకాలంలో ఔనని లేదా కాదని చెబితే బాగుండేది. కానీ దానిపై సమాధానం ఇవ్వక పోవడం అన్నది, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేదే తప్ప మరోటి కాదు. అయితే ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో రాజ్యాంగంలోని 200 నిబంధన కింద గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారని, అటువంటి సమయంలో న్యాయస్థానాలు గడువు విధించడం సరికాదని సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయ పడింది. బిల్లులకు ఆమోదం తెలిపేటప్పుడు కానీ, ఆమోదాన్ని నిలిపివేసే సమయంలో కానీ గవర్నర్ తన సొంత విచక్షణ ప్రకారం వ్యవహరించవచ్చని కూడా సూచించింది. అలాంటి సమయాల్లో మంత్రి మండలి సలహా ప్రకారం నడుచుకోవాల్సిన అవసరం లేదు. అయితే, సుదీర్ఘకాలం వివరించలేని కారణాల వల్ల ఒక బిల్లుపై నిర్ణయం తీసుకోకపోతే సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవలసిందిగా కోర్టు గవర్నర్‌కు పరిమితమైన ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. 361 అధికరణ కింద వారికి రక్షణ కవచం ఉన్నప్పటికీ సుదీర్ఘమైన ఆలస్యం జరిగినప్పుడు హేతుబద్ధమైన సమయంలో బిల్లులను ఆమోదించేందుకు, తిరిగి పంపేందుకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. ఇకపోతే తన పరిశీలనకు వచ్చిన ప్రతి బిల్లుపై రాష్ట్రపతి రాజ్యాంగంలోని 143వ అధికరణం కింద సుప్రీంకోర్టు సలహా కోరనవసరం లేదు. గవర్నర్లు నిరవధికంగా ఒక బిల్లును తమ వద్ద ఉంచుకోరాదు అనేదే ప్రధానం.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

# వివేకా హత్య కేసు వివాదం మధ్య సీఐ జె. లిశంకరయ్యకు షాక్ డిపార్ట్‌మెంట్ చర్యలు .

కర్నూలు రేంజ్ డీఐజీ ఆదేశాలతో సర్వీస్ నుంచి డిస్మిస్

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



వివేకానంద రెడ్డి హత్య కేసు చుట్టూ మరోసారి వేడెక్కిన రాజకీయ వివాదం నడుమ, పులివెందుల మాజీ సీఐ జె. శంకరయ్యకు సేవా విరమణకు ముందు భారీ ఎదురుదెబ్బ తగిలింది. కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఇచ్చిన ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా వీఆర్‌లో ఉన్న సీఐ శంకరయ్యను పోలీస్ శాఖ నుంచి డిస్మిస్ చేస్తూ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం రాత్రి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

**క్రమశిక్షణ చర్యల భాగంగా డిస్మిస్**

ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించిన మేరకు
డీఐజీ ఆదేశాల ప్రకారం, క్రమశిక్షణా చర్యల నిమిత్తం సీఐ జె. శంకరయ్యను సర్వీస్ నుంచి తొలగించడంపై నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయి అని పేర్కొన్నారు. ఈ చర్య, గత కొన్ని రోజులుగా వేడెక్కుతున్న వివేకా హత్య కేసు చర్చల మధ్య మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు నోటీసులు పంపిన ఘటన తర్వాతే హడావుడి**

ఇటీవలే శంకరయ్య సీఎం చంద్రబాబుకు లీగల్ నోటీసులు పంపిన విషయం పెద్ద వివాదానికి దారితీసింది. ఆ నోటీసుల్లో..అసెంబ్లీలో తనపై చేసిన వ్యాఖ్యలతో ప్రతిష్ట దెబ్బతిందని,రూ. 1.45 కోట్ల పరువు నష్టం పరిహారం కడవలసిందిగా,బహిరంగ క్షమాపణ చెప్పాలని
డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ చర్యతో ఆయన పేరుమీద మళ్లీ రాజకీయ ఆరోపణలు వెల్లువెత్తాయి.

**సీబీఐ చార్జిషీట్‌లో శంకరయ్య పేరుపై ఆరోపణలు**

వివేకా హత్య అనంతరం సాక్ష్యాల తుడిచివేత, వాంగ్మూలాల మార్పు, ప్రభుత్వ ఒత్తిళ్లుఇవన్నీ సీబీఐ చార్జిషీట్‌లో ప్రస్తావించబడిన నేపథ్యంలో శంకరయ్య పాత్రపై ఇప్పటికే అనేక ప్రశ్నలు లేవనెత్తబడ్డాయి.

**రాజకీయ నాయకుల విమర్శల నేపథ్యం**

అసెంబ్లీలో ఎమ్మెల్యేలు కూడా తీవ్ర స్థాయిలో స్పందించారు.
సీఐ శంకరయ్య చర్యల వెనుక "హంతకుల ఒత్తిడి, రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయంటూ" ఆరోపణలు వెలువడగా,"పోలీస్ వ్యవస్థ ప్రతిష్ఠ దెబ్బతిన్నందుకే అతనిపై డిస్మిస్ నిర్ణయం తీసుకోవడం సమంజసం" అని పలువురు నాయకులు స్పందించారు.

**పోలీసు శాఖ దృష్టిలోం 'సర్వీస్ విలువలకు విరుద్ధ ప్రవర్తన'**

డిస్మిస్ ఉత్తర్వుల్లోశంకరయ్య ప్రవర్తన, డిపార్ట్‌మెంట్ నిబంధనల ఉల్లంఘనలు, క్రమశిక్షణకు భంగం కలిగించే అంశాలనే ప్రధానంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వివేకా హత్య కేసుతో అనుబంధిత అన్ని వివాదాలు మరోసారి ఉధృతమైన సమయంలో, సీఐ జె. శంకరయ్యను సర్వీస్ నుంచి డిస్మిస్ చేయడం పెద్ద పరిణామంగా మారింది. ఈ నిర్ణయం రాజకీయ రంగంపై, కేసు దర్యాప్తు దిశపై, తదుపరి చర్యలపై సుదీర్ఘ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కర్నూలు పోలీస్ డిపార్ట్‌మెంట్ తీసుకున్న ఈ చర్యతో మొత్తం వ్యవహారం కొత్త మలుపు తిరిగిందని చెప్పవచ్చు.

# ప్రాజెక్టుల పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి.

**రాయచోటి, నవంబరు 22: (ఉదయం ప్రతినిధి)**

జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని భారీ నీటిపారుదల, హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు. వెలిగల్లు ప్రాజెక్టు, పెద్దమండెం మండలం, దిగుపల్లి గ్రామం వద్ద గల హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా ప్రధాన కాలువ మొదటి పంపింగ్ స్టేషన్, శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులను పరిశీలించారు. శనివారం జిల్లా కలెక్టర్ వెలిగల్లు ప్రాజెక్టు ను సందర్శించి ప్రాజెక్టు విస్తీర్ణం, ప్రస్తుతం నీటిమట్టం నిల్వ, గేట్ల పరిస్థితి, ప్రాజెక్టు వద్ద కంట్రోల్ రూమ్ కుడి, ఎడమ కాలువలు ద్వారా నీటి విడుదల ద్వారా ఎన్ని ఎకరాలు ఆయకట్టు కు నీరు అందుతున్నదని, తదితర విషయాలను భారీ నీటి పారుదల శాఖ, హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులకు అడిగి తెలుసు కున్నారు. వెలిగల్లు ప్రాజెక్టు కర్ణాటకలోని నంది హిల్స్ పాపాగ్ని నుండి నీరు రావడం జరుగుతున్నదని దీనికి సంబంధించిన రూట్ మ్యాప్ ద్వారా ఏ ఏ ప్రాంతానికి నీరు అందించడం జరుగుతున్నదో ఇరిగేషన్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. వెలిగల్లు ప్రాజెక్టు నీటి సామర్థ్యం 4.64 టీ యం సి కాగా , ప్రస్తుతం నీటి నిల్వ 4.15 టీఎంసీలు ఉన్నదని , కుడి కాలువ ద్వారా 60 చెరువులకు నీరు అందించడం 23,400 ఎకరాలకు నీరు అందివ్వడం జరుగుతున్నదని, అలాగే ఎడమ కాలవ ద్వారా 9 చెరువులకు నీరు అందించి 600 ఎకరాలకు సాగునీరు అందడం జరుగుతున్నదని అధికారులు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కుడి ఎడమ ప్రధాన కాలువలకు సంబంధించి పూర్తిస్థాయిలో పునరుద్ధరించడానికి అంచనాలను తయారు చేయాలని ఆదేశించారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా ఆయకట్టు దారులకు అందించేందుకు అవకాశాలను పరిశీలించాలని అధికారులకు తెలిపారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద పెద్దమండెం మండలం దిగువపల్లి గ్రామంలో శ్రీశైలం నుండి వచ్చే బ్యాక్ వాటర్ ను మొదట ప్రధాన పంపింగ్ స్టేషన్ 4900,/1.60 కి.మీ వద్ద పంపింగ్ స్టేషన్, పంపింగ్ ద్వారా అయినా వాటర్ డెలివరీ పాయింట్ పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. అనంతరం శ్రీనివాసపురం రిజర్వాయర్ సామర్థ్యం 1.02 టీఎంసీ లు కాగా, 28 వేల ఎకరాల ఆయకట్టుకు సాగు అందించడానికి వీలవుతుందని, 2 ప్రధాన కాలువల పనులు పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్టు కింద భూమిని కోల్పోయిన రైతులకు పునరావాసం కల్పించడం జరిగిందని, కాలవల బ్రిడ్జిలు పనులు, లైనింగ్ పనులు తదితర చిన్న చిన్న పనులు పెండింగ్లో ఉన్నవని అధికారులు తెలిపారు. ఈ పనులకు సంబంధించి నివేదికలను తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని ప్రభుత్వ అనుమతులు వచ్చిన వెంటనే టెండర్లకు పిలిచి పనులను ప్రారంభించాలని ఆగస్టు 2026 లోపల అన్ని పూర్తి చేసే విధంగా చూడాలని, జిల్లాలో భూగర్భ జలాల పరిమాణ స్థాయి పెంపుదలకు ప్రత్యేక దృష్టి సాధించాలని వాటి అనుగుణంగా జిల్లాలో తాగు, సాగు నీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు పనిచేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ ఈ వెంకటరామయ్య, ఇరిగేషన్ ఈ ఈ భరత్ కుమార్ హెచ్ ఎం ఎస్ ఎస్ అధికారి సి. రాజగోపాల్, డిఈ లు, ఏ ఈ లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈనెల 23న అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మదిన వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి, నియోజకవర్గ మరియు మండల స్థాయిలలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధుల నేతృత్వంలో సత్య సాయి బాబా భక్తులు ఎన్జీవోల సమన్వయంతో జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. జిల్లా మరియు మండల స్థాయి అధికారులకు ఈ వేడుకల నిర్వహణపై తగిన ఆదేశాలు జారీ చేసినట్లుగా పేర్కొన్నారు.



వెలిగల్లు ప్రాజెక్టును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

# చెట్టు కింద కూర్చుని ప్రజా సమస్యలను పరిశీలించిన ఎమ్మార్వో మధుబాబు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబర్ 22 :**




పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో చెట్టుకింద కూర్చొని యం.ఆర్.ఓ మధుబాబు ప్రజా సమస్యలను విన్నారు. రెవెన్యూ సంబంధించిన అనేక సమస్యలతో కార్యాలయానికి వచ్చే అర్జీదారులు తన వరకు రాలేక బయట ఎండలో నిలబడి పడిగాపులు కాస్తున్నారని గమనించి తానే చెట్టు కింద కూర్చొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి ఎమ్మార్వో మధుబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మధుబాబు మీడియాతో మాట్లాడుతూ, సామాన్య ప్రజలు అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యలు చెప్పుకోవాలనే ఉద్దేశ్యంతోనే కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అదేవిధంగా సోమవారం జరిగే గ్రీవెన్స్ రోజే సమస్యలు చెప్పుకుంటే పరిష్కరించడతాయి అనేది కాకుండా ప్రతీరోజు ప్రజల సమస్యల కోసమే అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ప్రజలు గమనించాలని యం.ఆర్.ఓ కోరారు. సమస్య ఎటువంటిదైనా కార్యాలయం సిబ్బంది అలసత్వం చూపితే తనకు ఫిర్యాదు చేయమన్న మధుబాబు అన్నారు.

# కోనంకి ఎస్టీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

జ్వరాల సర్వేలో భాగంగా మందులు పంపిణీ

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబర్ 22 :**



పిడుగురాళ్ల మండలం కోనంకి గ్రామ శివారు అల్లూరి సీతారామరాజు కాలనీ నందు శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జ్వరాలకు సంబంధించిన కేసుల సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని ప్రతి గృహానికి వెళ్లి జ్వరాల సర్వే నిర్వహించడం జరిగింది. జ్వరం కేసుల సర్వేలో భాగం గా కోనంకి శివారు అడవి ప్రాంతంలోని ఎస్టీ కాలనీ నందు ఈ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 50 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలలో ఇద్దరికి సాధారణ జ్వరాలు ఉన్నట్లు తెలిసింది. అదేవిధంగా జలుబు, దగ్గుతో ఉన్న వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆరోగ్య శాఖ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఏఎం ఎస్ కే. జానీ మీరా, ఎం పి హెచ్ ఎస్ ఎం. భూషణం, ఎంఎల్ హెచ్పి శ్రీలక్ష్మి, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రారంభించిన కమలాపూర్ ఎమ్మెల్యే డీసీసీబీ చైర్మన్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా కమలాపురం మండలం చదిపిరాళ్ల గ్రామంలో "న్యూ టీ. చదిపిరాళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం" కార్యాలయాన్ని ప్రారంభించిన కమలాపురం శాసన సభ్యులు క్రిష్ణ చైతన్య రెడ్డి కడప డీసీసీ బ్యాంక్ చైర్మన్ లిసూర్యనారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న విభరాపురం సొసైటీ అధ్యక్షులు లోమడ వాసుదేవ రెడ్డి జిల్లా అధికారులు మరియు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కొలిమిగుండ్ల గ్రామంలో పర్యటించిన ఎంపీడీవో పి.దస్తగిరి బాబు...

**కొలిమిగుండ్ల నవంబర్ 22(ఉదయం న్యూస్):**




కొలిమిగుండ్ల గ్రామంలో శనివారం నాడు ఎంపీడీవో పి. దస్తగిరి బాబు పర్యటించారు. గ్రామంలోని చెన్నకేశవ స్వామి కాలనీ యందు శానిటేషన్ పనులను ఎంపీడీవో దస్తగిరి బాబు పరిశీలించారు. గ్రామంలో ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాంటప్పుడే విష జ్వరాలు రాకుండా ఉంటాయని ఎంపీడీవో దస్తగిరి బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళీశ్వర గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బద్వేల్‌లో నీట మునిగిన నిరుపేద గుడిసెలు



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు మండలం బయనపల్లి చెరుకు పూర్తిస్థాయి నీరు చేరడంతో మునిగిన నిరుపేద గుడిసెలు...మూడు సంవత్సరాలుగా సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలు...ఎటువంటి సమాచారం లేకుండా చెరువుకు తెలుగు గంగ కాలువ ద్వారా నీటిని విడుదల చేసిన అధికారులు..నీటిలోనే మునిగిపోయిన ఇంటి సామాగ్రి...రాత్రికి రాత్రి గుడిసెలను చుట్టుముట్టిన నీరు...అధికారులు ఆదుకోవాలంటూ నిరుపేదల ఆర్తనాదాలు...

# 26న రైతు, కార్మిక సంఘాలు ట్రాక్టర్, బైక్ ర్యాలీ

అఖిలపక్ష రైతు సంఘాలకు ఉలవలపూడి రాము పిలుపు



**నరసరావుపేట, ఉదయం న్యూస్, నవంబర్ 22 :**

పల్నాడు జిల్లా నరసరావుపేట సిపిఎం కార్యాలయంలో శనివారం అఖిలపక్ష రైతు సంఘాలు కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము
ఈ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

రాము తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, నవంబర్ 26వ తేదీన జాతీయ రైతు సంఘాలు, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా నరసరావుపేట మార్కెట్ యార్డు వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా, రైతులకు కార్మికులకు మద్దతుగా నిర్వహించే ట్రాక్టర్, బైకు ర్యాలీలను పల్నాడు జిల్లాలోని రైతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీలను జయప్రదం చేయాలని రాము రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు నాయకులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# మంగంపల్లి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.

**ఉదయం న్యూస్ వనపర్తి**



పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల నిర్మాణంతో గ్రామాలలో పరిపాలన వ్యవస్థ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని గ్రామ పరిపాలన బాగున్నప్పుడే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామంలోని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారులకు మహర్దశ.మంగంపల్లి అల్వాల రోడ్డు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



గట్లఖానాపురం నుంచి అల్వాల క్రాస్ రోడ్ వరకు రోడ్డు. అమ్మపల్లి నుంచి అల్వాలకు రోడ్డు నిర్మాణంకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే. పెద్దమందడి మండలంలోని పలు గ్రామీణ రహదారులకు మహర్దశ చేకూరింది. రూ. 5 కోట్ల రూపాయలతో పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామం నుంచి అల్వాల గ్రామం వరకు. రూ 5 కోట్ల రూపాయలతో గట్ల కానాపురం నుంచి అల్వాల క్రాస్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం పనులకు. రూ 5 కోట్ల రూపాయలతో అమ్మపల్లి నుంచి అల్వాల గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి శుక్రవారం ఈ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామానికి పక్కా రోడ్ల నిర్మాణం జరుగుతుందని దీంతో గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి, 44 కార్మిక చట్టాలను అమలు చేయకపోతే పతనం తప్పదు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిఐటియు నేతల హెచ్చరిక

**నంద్యాల ప్రతి ఉదయం న్యూస్**




కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో ప్రజలను కార్మికులను పూర్తిగా విస్మరించి పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడం కోసం బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా కుదింపు చేసి కార్మికులను నయా బానిసలుగా చేయడాన్ని సిఐటియుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, నేటి నుండి అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ గాంధీచౌక్ సెంటర్లో నోటిఫికేషన్ కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కేం మహమ్మద్ గౌస్ పి వెంకటలింగంలో వీరితో పాటు సిఐటియు పట్టణ కోశాధికారి సుబ్బారావు,నాయకులు జైలాన్, రాణా, హుసేని,వెంకట్రావు, మునాఫ్, శ్రీను, సత్యం, నాగేంద్ర, బుజ్జి లతో పాటు మరో 30 మంది కార్మికులు పాల్గొనడం జరిగిందిఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు కే. మహమ్మద్ గౌస్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వెంకట లింగం లు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో కార్మికులను నయా బానిసలుగా చేయడమే ధ్యేయంగా పెట్టుకుని నాలుగు లేబర్ కోట్లుగా కుదింపు చేసి బీహార్ ఎన్నికల ముగిసిన అనంతరం వెంటనే బిజెపి కపట కపట బుద్ధిని బయటపెట్టి నేటి నుండి అమలు చేయాలని అన్ని రాష్ట్రాలకు నోటిఫై పంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తన ఆప్త మిత్రులైన అంబానీ అదానిలాను లక్షల కోట్లకు అధిపతులుగా చేయాలని జయంతో కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా వేతనాలను పెంచకుండా ఇచ్చిందే తీసుకోవాలి సమ్మె చేసే హక్కు లేదు యూనియన్ పెట్టుకోవాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చే విధంగా లేనిపోని షరతులను పెట్టి కార్మికులను కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి కార్మికుల ను నయా బానిసలుగా చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సీఐటీయూగా విశాఖపట్నంలో జరిగే ఆల్ ఇండియా మహాసభలలో చర్చించి దేశవ్యాప్తంగా ఉన్న 40 కోట్ల మందికి పైగా కార్మికులను ఉద్యోగులను అందరిని ఏకం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు ఎక్కడ ఏ రాష్ట్రంలోనూ అమలు కాకున్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మోడీ చెప్పిందే తడవుగా 13 గంటల పని విధానాన్ని అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని, అదే విధంగా 13 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కార్మిక శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేయడం సరైనది కాదని, దేశంలో రోజురోజుకు మహిళలకు రక్షణ లేకుండా ఉంటే మహిళలను కూడా రాత్రిపూట పని చేయించాలని నిబంధనను పెట్టడం దుర్మార్గమని ఇప్పటికైనా మోడీ కూటమి ప్రభుత్వాలు కార్మికులను విస్మరించి, కార్మికుల కుటుంబాలను నాశనం చేసే విధానాలను మానుకోవాలని, లేకుంటే దేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలకు కార్మికులు, ప్రజలే సరైన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# గజ్వేల్ ఐఓసి లో మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ

**జిల్లా ఇంచార్జ్ మంత్రి జి.వివేక్ వెంకట స్వామి**

**గజ్వేల్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఎం ఎల్ సి యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఆర్డీవో చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, నియోజక వర్గంలో పలు మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.
జ్యోతి ప్రచోదన చేసి తెలంగాణ గేయాలపన తరవాత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్య ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం విశిష్టత మహిళ శక్తి ద్వారా మహిళలు చేస్తున్న కార్యక్రమాలు గుర్చి వివరించారు. గజ్వేల్ నియోజకవర్గంలో 54000 చీరలు పంపిణీ చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ. తెలంగాణ గీతాలాపన సమయంలో చాలా మంది మహిళలు గేయాన్ని ఆలపించడం జరిగిందని రాష్ట్ర గీతానికున్న ప్రాముఖ్యతనీ తెలియజేస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా అభ్యున్నతికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళలను అన్ని రంగాల్లో బలోపేతం చేయడానికి మహిళా శక్తి పెంచడానికి వారే స్వంతంగా ఆదాయం సంపాదించడం కోసం కుటుంబానికి పోషించడం కోసం అనేక పథకాలు చేపట్టారు. స్కూల్ యూనిఫాం, 28 కోట్ల వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ కార్యక్రమంలో 600 కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజీ కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఉచిత బస్సు కోసం 8 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఈ పథకాన్ని
చాలా మంది మహిళలు ఉపయోగించుకుంటున్నారు. రేషన్ సన్నబియ్యం పంపిణీ 12వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. మా ప్రభుత్వం వచ్చినా తరవాత మహిళలకు ఇష్టమైన రంగులతో చీరలను మన రాష్ట్రంలో సిరిసిల్ల, కరీంనగర్ లో తయారు చేసిన చీరలను పంపిణీ చేస్తుంది. నా యొక్క సతీమణి సైతం నాకో చీర కావాలని అడిగింది అంటే అర్ధం చేసుకోండి మహిళకు మంచి నాణ్యత కలిగిన చీరలను అందజేస్తుందని తెలుసుకోవాలి. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు గుర్తి చేసుకుంటూ వారి పేరు మీదుగా ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ అని నామకరణం చేశాం.

# పరారీ లో వున్న ఇద్దరు ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల అరెస్ట్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



**రూ. 10,56,000-00 నగదు, 3సెల్ ఫోన్ లు, 1 బ్యాగ్ స్వాధీనంలి**
**బెంగుళూరు లో పీజీ హాస్టల్ నడుపుతూ బెట్టింగ్ లకు పాల్పడుతున్న వైనం royalbook365.com.in website తో లావా దేవీలు నడుపుతూ బెట్టింగ్ భూతాన్ని విస్తరిస్తున్న ముఠాలి లోతైన విచారణ చేస్తున్నాం, పై ముఠా తో సంబంధాలున్న అందరినీ గుర్తించి అరెస్ట్ చేస్తాం ప్రొద్దుటూరు డిఎస్పి భావన**

కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణం యందు క్రికెట్ బెట్టింగ్ ముఠా కార్యకలాపాల గురించి డి.ఎస్.పి భావన ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడమైనది. ఈ క్రమములో భాగంగా బెంగుళూరు కేంద్రముగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తు, ఆన్లైన్ ట్రేడింగ్ కొరకు తమకు కరెంట్ అకౌంట్లు కావాలని తెలిసిన వారిని నమ్మించి, వారి ద్వారా వివిధ బ్యాంక్ లలో కరెంట్ అకౌంట్లు ఓపెన్ చేయించి, వారి బ్యాంకు ఎకౌంటు బుక్స్ తీసుకొని తద్వారా బెట్టింగ్ నిర్వహిస్తూ వుండి 5-11-2025 వ తేదీన అరెస్ట్ కాబడిన ముఠాలోని 6 మంది సభ్యులు ఇచ్చిన నేర ఒప్పుదల మేరకు ముఠాలో కీలక సభ్యులైన ప్రొద్దుటూర్ మండలం లింగాపురం గ్రామానికి చెందిన ధనికల వీర శంకరయ్య ఏ వీర శంకర్ కాసినాయన మండలానికి చెందిన ప్రస్తుతం బెంగలూరు నందు ఉన్న అర్ల చంద్ర యాదవ్ అను వారిపై నిఘా ఉంచడమైనది. సదరు నిఘాలో భాగంగా శుక్రవారం ముఠాలో కీలక సభ్యులైన ధనికల వీర శంకరయ్య ఏ వీర శంకర్ మరియు అర్ల చంద్ర యాదవ్ లను సదాశివయ్య, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, ప్రొద్దుటూరు టౌన్ నందు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ద్వారా ఆర్జించిన రూ. 10,56,000-00 నగదు, 3 సెల్ ఫోన్ లు, 1 బ్యాగ్ స్వాధీనం చేసుకోవడమైనది. విచారణలో బెంగుళూరునందు, పి నువ్వు అకౌంటు జీ నడుపుతున్నధనికల వీర శంకరయ్య ఏ వీర శంకర్ మరియు అర్ల చంద్ర యాదవ్ లు %తీశీఖ్శ్రీ-ఎశీశీ౨365.ఛిశీ.ఱఅ% అను వెబ్ సీట్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ, సదరు వెబ్ సైట్ ద్వారా బెట్టింగ్ లావా దేవీలకొరకు బ్యాంక్ అకౌంట్లు అవసరం అయినందున తాము నిర్వహిస్తున్న అక్రమ బెట్టింగ్ వ్యవహారాన్ని ఈ కేసు నందు ఇంతకు ముందు అరెస్ట్ కాబడిన తమ అనుచరుల ద్వారా బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయించుకొని వారికి కమిషన్లు ఇస్తూ వారి ద్వారా విస్తృతముగా ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తేలినది. ప్రస్తుతానికి బ్యాంకుల ద్వారా తెలిసిన సమాచారం మేరకు పై బెట్టింగ్ కు సంబంధించిన అనుమానాస్పద లావా దేవిలు జరిపిన అన్నీ అకౌంట్లను ఫ్రీజ్ చేయమని ఆయా బ్యాంకులను కోరడమైనది. పై క్రికెట్ బెట్టింగ్ ముఠాల కార్యకలాపాలను గుర్తించి వారిని పట్టుకొని చట్టం ముందు నిలబెట్టుటలో ప్రతిభ కనపర్చిన సదాశివయ్య, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, ప్రొద్దుటూర్ %××% టౌన్ వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించి వారికి తగు రివార్డుల కొరకు సిఫార్సు చేయడం జరుగుతుంది.

**అరెస్టు కాబడిన వ్యక్తుల వివరాలు :**

1. ధనికల వీర శంకరయ్య ఏ వీర శంకర్, లింగాపురం గ్రామం, ప్రొద్దుటూరు మండలం
2. అర్ల చంద్ర యాదవ్, నాయునిపల్లి గ్రామం, కాశీనాయన మండలం, కడప జిల్లా, ప్రస్తుతం మున్నేకోలాల్, మార్తహళ్ళి, బెంగళూరు సిటీ, కర్ణాటక రాష్ట్రం.

# ఉద్యాన పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం

**పెట్టుబడి తగ్గించుకోవడం-దిగుబడి , నాణ్యమైన అదిక దిగుబడి పొందుట**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం శ్రీ అవదూత కాశీనాయన మండలం వరికుంట్ల రైతు సేవ కేంద్రం పరిదిలోని అరటి, పామాయిల్ రైతులకు కోరమండల్ ఇంటర్నేషనల్ పామాయిల్ కంపనీ సువేన్ ఆగ్రో ఇండస్ట్రీస్ భూపాల పల్లె వారి సౌజన్యంతో ఉద్యాన శాఖ, వైయస్సార్ జిల్లా ఆద్వర్యంలో రైతులకు వివిద ఉద్యాన పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం సమర్థ వినియోగం ద్వారా పెట్టుబడి తగ్గించుకొని,నాణ్యమైన అదిక దిగుబడిని ఎలా సాదించాలి అనే అంశంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది . ఈ సందర్భంగా పోరుమామిళ్ల ఉద్యనాధికారి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రైతులు పూర్తిగా రసాయనిక ఎరువులనే కాకుండా అందుబాటులో గల సేంద్రీయ ఎరువులను తప్పకుండా వాడాలని , అవసరం ను బట్టి మాత్రమే రసాయనిక ఎరువులను వాడుకోవాలి . రసాయనిక ఎరువులు వాడే మోతాదు, వాడే సమయం మరియు వాడే విదానం కూడా శాస్త్రవేత్తల సూచనలను పాటించి శాస్త్రీయంగా వాదలని చూసించారు. ప్రతి రైతు తప్పకుండా బిందు సేద్య పరికరాలను అమర్చుకొని డ్రిప్ ద్వారా మాత్రమే ఎరువులను ముఖ్యంగా నీటిలో కరిగే ఎరువులను తక్కువ తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు పంటకి అందించుట ద్వారా ఎరువుల సమర్థ వినియోగంతో పాటు, మోతాదును కూడా ఆడ చేయవచ్చునని తెలిపారు. అలాగే పొలంలో పంటకోత తర్వాత పొలంలో వృదాగా పది వుండే వ్యర్థాలను అదే పొలంలో కుళ్లబెట్టి, ఎరువుగా మార్చుకోని వాడుకోవచ్చునని సూచించారు.
పంట నాటుటకు ముందు కుళ్లిన దిబ్బ ఎరువుతో పాటు, పాస్ఫరస్ మరియు పొటాస్ స్తిరీకరణ బాక్టీరియా కలిపి పొలంలో జల్లుట ద్వారా , మొక్కలకి అందుబాటులో లేని ఈ పోషకాలను అందుబాటులోకి తెచ్చుట ద్వారా పైపాటుగా వాడే ఎరువుల మోతాదును తగ్గించుకోవచ్చును . అలానే స్తూల పోషకాలతో పాటు అవసరమను బట్టి చీలేటెడ్ జింక్ ,బోరాన్,ఐరన్ లాంటి సూక్ష్మ పోషకాలను కూడా దపాలుగా అందిచ్చుట ద్వారా పంట దిగుబడిని , నాణ్యతను పెంచుకోవచ్చునని తెలిపారు.
తదుపరి సువేన ఆగ్రో కంపనీ ప్రతినిధి కొండ రెడ్డి మాట్లాడుతూ పామాయిల్ పంట సాగులో చేపట్టవలసిన సాగు యాజమాన్య పద్ధతుల గురించి, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ రాయితీ వివరాలను వివరించారు. పంట నాటినప్పటి నుండి కంపనీ వారు రైతుతో కలిసి తోడ్పాటు అందివ్వటం తో పాటు పంట కోతకి వచ్చినప్పుడు ప్రభుత్వం నిర్దారించిన ధరతో నేరుగా , పారదర్శకంగా కొనడం జరుగుతుందని తెలియజేశారు . ఈ కార్యక్రమలో ఇంకా కోరమండల్ ఇంటర్నేషనల్ కంపనీ నరస రెడ్డి, గ్రామ ఉద్యాన సహాయకులు వెంకటేశ్ , రైతులు పాల్గొనటం జరిగినది.

# శ్రీరాంపూర్ సీఐగా శ్రీలత బాధ్యతలు: నేర నిరోధక చర్యలపై దృష్టి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




శ్రీరాంపూర్ సీఐగా శ్రీలత బాధ్యతలు స్వీకరించారు నేర నిరోధక చర్యలపై దృష్టిశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా పి. శ్రీలత బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన సీఐ డి. వేణు చందర్ సస్పెన్షన్ నేపథ్యంలో కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ నుంచి ఆమెను ఇక్కడికి బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీలత మాట్లాడుతూ. స్థానిక సమస్యల పరిష్కారం, నేర నిరోధక చర్యలు, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణమూర్తి

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**




వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అధికారులలో మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం కృష్ణమూర్తి మైదుకూరు మండల రెవెన్యూ అధికారి నరేంద్ర మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి లు ఉన్నారు. వరి పంట పండించే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండని శనివారం నాడు మైదుకూరు మండలంలోని శివపురం రైతు సేవ కేంద్రాన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంగా కేటాయించి స్థానిక మైదుకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఏర్పాట్లను పరిశీలించారు.
ఇందులో భాగంగా ఏడిఏ కృష్ణమూర్తి గారు మాట్లాడుతూ మైదుకూరు మండలంలో నాలుగు గ్రామాలలో సుమారు 1000 మంది రైతులు మూడువేల ఎకరాలలో వరి పంటను సాగు చేస్తున్నారు ముఖ్యంగా శివపురం, అన్నలూరు మరియు ఎస్. మైదుకూరు గంజి కుంట గ్రామాలలో వరి పంటను సాగు చేస్తున్నారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలు మేరకు వరి పంట పండించే రైతులు కొరకై వరి ధాన్యం సేకరణకు శివపురం రైతు సేవా కేంద్రం ను కొనుగోలు కేంద్రంగా కేటాయించి తద్వారా వరి పండించే రైతుల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయుటకు తగిన ఏర్పాట్లను చేయడం జరిగింది. ఇందులో భాగంగా వరి ధాన్యం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ కు 2389 రూపాయలు మరియు సాధారణ రకం క్వింటాల్ 2369 రూపాయలు గాను ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది అదేవిధంగా తేమ శాతం 17 శాతానికి మించరాదని మరియు చెత్త,రాళ్ళు మరియు తాలు ఒక శాతానికి మించరాదని చెడిపోయిన మరియు రంగు మారిన విత్తనాలు ఐదు శాతానికి మించరాదని పరిపక్వానికి రాని మరియు వంకర తిరిగిన గింజలు మూడు శాతానికి మించకూడదని ఆయన రైతులను ఉద్దేశించి తెలిపారు మరియు తదుపరి సూచనలు సలహాలు కొరకై సంబంధిత రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి వరి పండించే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మైదుకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కృష్ణమూర్తి గారు తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది సౌజన్య మరియు మధు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల, కళాశాల బస్సులపై మైదుకూరు లో ప్రత్యేక తనిఖీలు

**విద్యార్థుల భద్రతే మా ప్రధాన లక్ష్యం: మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్**

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన బస్సులపై మైదుకూరు పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల భద్రత, రక్షణను అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తూ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు మైదుకూరు డీఎస్పీ శ్రీ జి.రాజేంద్ర ప్రసాద్ గారు తెలిపారు. ఈ తనిఖీలలో పోలీసులు బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్‌లు, ఇన్స్యూరెన్స్ పత్రాలు, డ్రైవర్ల లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు తదితరాలను పరిశీలించారు. అంతేకాకుండా, బస్సుల్లో ఉండే ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, సీటింగ్ సామర్థ్యం వంటి అంశాలను కూడా అధికారులు పరిశీలించారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని పోలీసులు స్పష్టం చేశారు. డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ రూల్స్
పాటించాలని, అతివేగం వలన కలిగే ప్రమాదాలు వంటి అంశాలపై పోలీస్ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. డ్రైవర్‌లు ఎప్పటికప్పుడు తగిన విశ్రాంతి తీసుకోవడం, మద్యం లేదా మత్తు పదార్థాల ప్రభావంలో వాహనాలు నడపకూడదని ప్రత్యేకంగా హెచ్చరించారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తమ విద్యార్థుల రవాణా బాధ్యతను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, వాహనాలపై రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. ఉదయం, సాయంత్రం సమయంలో డ్రైవర్ వాహనం తీసుకుని విద్యార్థుల కోసం వెళుతున్న సమయంలో స్కూల్ యాజమాన్యం చెక్ చేసి పంపాలని పోలీసులు సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సిఐ రమణారెడ్డి ఎస్సై చిరంజీవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వాడిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు, బ్యాటరీలు, టెంట్లు మరియు ఇతర సామగ్రి వేలం.

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిఎఆర్ హెడ్ క్వార్టర్ పెద్ద కోడూరు గ్రామ శివారు, సిద్దిపేట
వేలం 25/11/2025
సిద్దిపేట జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్ సాయుధ పోలీస్ దళం, పెద్ద కోడూరు గ్రామ శివారు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వాడిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానికల్ బ్యాటరీలు, వస్తువులు, టెంట్స్, షామియానా, మరియు వివిధ రకాలైన డ్యామేజ్ అయిన ఇతర ఇనుము వస్తువుల గురించి పోలీస్ కమిషనర్ వేలం పాట ఏర్పాటు చేయడం జరిగింది. 25/11/2025 న వేలం వేయబడతాయి, ఆసక్తి ఉన్నవారు మరియు వేలంపాటలో పాల్గొనే వారు 25-11-202 వేలం పాట జరుగు ప్రదేశానికి వచ్చి పేర్లు నమోదు చేసుకొని వేలంపాటలో పాల్గొని, వేలంపాట పూర్తి కాగానే వేలం డబ్బులు చెల్లించి పై వస్తువులు తీసుకొని వెళ్ళవచ్చని పోలీస్ కమిషనర్ ఎస్ ఎం విజయ్ కుమార్ తెలిపారు.
ఏదైనా సందేహాలు ఉంటే ఈ 8712667416, 8712667422 నెంబర్లకు సంప్రదించండి.

# ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాల అందించిన ఎమ్మెల్యే .

**ఉదయం న్యూస్ వనపర్తి.**



పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామా తండాకు చెందిన ఉన్స్ వాత్ దేవి, ఉన్సా వత్ శంకరమ్మ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే వారికి నూతన వస్త్రాలను అందించి అభినందించారు. మంగంపల్లి గ్రామానికి చెందిన గుజ్జల చెన్నమ్మ నూతన గృహప్రవేశానికి సైతం ఎమ్మెల్యే హాజరై నూతన వస్త్రాలను అందించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు అభినందనలు తెలియజేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.**

ప్రతి మనిషి జీవితంలో సొంతింటి కల నెరవేర్చుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటాడని అలాంటి ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రూ. ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణాలకు సంబంధించి దళారుల నమ్మి మోసపోకూడదని ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేకుండా మీకు రూ 5 లక్షల రూపాయల బిల్లును ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## రేషన్ కార్డు ఉన్నవారికి కేంద్రం శుభవార్త..



రేషన్ కార్డు ఉన్న వారికి కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ అదిరే శుభవార్త అందించింది. గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద దాదాపు 80 కోట్ల మంది పేద ప్రజలకు ప్రతి నెలా ఉచితంగా అందిస్తున్న రేషన్ పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ వివరాలు ఓసారి తెలుసుకుందాం.
దేశంలోని 80 కోట్ల మంది పేద ప్రజలకు లబ్ధి చేకూరుస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డు ఉన్న వారికి అదిరే శుభవార్త అందించింది. కరోనా మహమ్మారి సమయంలో తీసుకొచ్చిన ఉచిత రేషన్ పథకం ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన స్కీమ్‌ను మరో 5 ఏళ్ల పాటు పొడిగించింది. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో సమావేశమైన కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు నవంబర్ 29న కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయంతో దేశంలోని 80 కోట్ల మంది పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను ప్రకటించిన సందర్భంగా కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఉచిత రేషన్ పథకం గరీబ్ కల్యాణ్ అన్న యోజన స్కీమ్ మరో 5 ఏళ్లు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జనవరి 1, 2024 నుంచి ఈ పొడిగింపు వర్తిస్తుందన్నారు. డిసెంబర్, 2028 వరకు పేద ప్రజలకు కేంద్ర సర్కార్ ఉచితంగా బియ్యం పంపిణీ చేయనుందని చెప్పారు. ఈ నిర్ణయంతో కేంద్రంపై అదనంగా మరో రూ.11.8 లక్షల కోట్ల భారం పడుతుందని చెప్పారు. అంతకు ముందు ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికల ర్యాలీ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉచిత రేషన్ పథకాన్ని మరో 5 ఏళ్లు పొడిగిస్తామని ప్రకటించిన విషయం తెలిసింది. తాజాగా కేంద్ర కేబినెట్ ఆ నిర్ణయానికి ఆమోద ముద్ర వేసింది. పీఎంజీకేఏవై పథకాన్ని ఏప్రిల్ 2020లో కరోనా మహమ్మారి లాక్ డౌన్ విధించిన క్రమంలో ప్రకటించింది కేంద్రం. మొదట మూడు నెలలు మాత్రమే ఉచితంగా రేషన్ ఇచ్చేందుకు ఈ స్కీమ్ తెచ్చారు. ఈ పథకం ద్వారా నెలకు 5 కిలోల బియ్యం ఉచితంగా అందిస్తోంది. ఆ తర్వాత పలు మార్లు ఈ స్కీమ్ పొడిగించింది కేంద్రం. ఇప్పుడు మరో 5 ఏళ్ల పాటు ఉచితంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఈ పథకం డిసెంబర్ 2023 లో అంటే వచ్చే నెలలో గడువు ముగియనుంది. ఇప్పుడు కేంద్ర సర్కార్ 5 సంవత్సరాల పాటు పొడిగింపు నిర్ణయం తీసుకున్న తర్వాత, ప్రజలు డిసెంబర్ 2028 వరకు ఈ పథకం ప్రయోజనాలను పొందడం కొనసాగిస్తారు.

## 6 నెలల్లో 200 శాతం రిటర్న్స్..

తమ ఇన్వెస్టర్లకు ఓ కంపెనీ షేర్లు మల్టీబ్యాగర్ రిటర్న్లు అందించాయి. అది కూడా కేవలం ఆరు నెలల్లోనే. అదే ఎయిమ్‌కో ఎలికాన్ (ఇండియా) లిమిటెడ్ కంపెనీ. ఈ సంస్థ షేర్లు వరుసగా 5 శాతం పెరుగుతూ అప్పర్ సర్క్యూట్ కొడుతున్నాయి. ఇవాల్టి ట్రేడింగ్‌లో ఈ స్టాక్ 52 వారాల గరిష్టాన్ని చేరింది. ఇన్వెస్టర్లు దీన్ని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్న క్రమంలో షేరు విలువ పైపైకి దూసుకెళ్తోంది. బుధవారం నవంబర్ 29న ఉదయం మార్కెట్ ప్రారంభం కాగాగనే కంపెనీ షేరు విలువ 3 శాతానికి పైగా పెరిగింది. ప్రస్తుతం రూ. 1,810 గా స్థాయికి చేరి ట్రేడింగ్ అవుతోంది. గత రెండు రోజులుగా భారీ కొనుగోళ్లు జరుగుతున్నాయి. 2023- 24 ఆర్థిక ఏడాది సెప్టెంబర్ 30 తో ముగిసిన రెండో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ. 51. 12 కోట్లుగా నమోదు చేసింది. ఇది గతేడాది త్రైమాసికంతో పోల్చితే 38. 55 శాతం పెరిగింది. కంపెనీ నిర్వహణ లాభం రూ. 16.03 కోట్లుగా నమోదు చేసింది. కంపెనీ పీఏటీ గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.6.06 కోట్ల నుంచి రూ. 10. 79 కోట్లకు చేరింది. ఎయిమ్‌కో ఎలికాన్ (ఇండియా) లిమిటెడ్ గత ఏడాదిలో ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్లు అందజేసింది. ఈ కాలంలో కంపెనీ షేరు ధర నవంబర్ 29, 2022న రూ. 421. 00 నుంచి నవంబర్ 28, 2023 నాటికి రూ. 1,752. 55కి పెరిగింది. ఇది ఒక సంవత్సరం హోల్డింగ్ వ్యవధిలో 300 శాతానికి పైగా పెరిగింది.



## కొత్త పాలసీ.. 5 ఏళ్లు చాలు..



ఎల్ఐసీ కొత్త పాలసీని లాంఛ్ చేసింది. తమ కస్టమర్లకు అదిరే బెనిఫిట్స్‌తో ఈ కొత్త పాలసీని రూపొందించినట్లు తెలిపింది. ఈ పాలసీలో 5 ఏళ్ల పాటు ప్రీమియం కడితే.. జీవితాంతం 10 శాతం చొప్పున గ్యారెంటీ ఆదాయం పొందొచ్చు. ఈ పాలసీ గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం. ప్రభుత్వ రంగ జీవిత బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) కొత్త పాలసీని లాంఛ్ చేసింది. పొదుపుం బీమాతో పాటు గ్యారెంటీ రిటర్న్స్‌తో ఎల్ఐసీ ఈ పాలసీని అందుబాటులోకి తెచ్చింది. అదే జీవన్ ఉత్సవ్ నవంబర్ 29న ఈ పాలసీని లాంఛ్ చేసింది. ఇది నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, జీవితాంతం ఇన్సూరెన్స్ అందించే పాలసీ. ఒకసారి ఈ పాలసీ తీసుకుంటే.. ప్రీమియం చెల్లింపు వ్యవధి ముగిసిన తర్వాత జీవితాంతం ఆదాయం పొందొచ్చు. హామీ మొత్తంలో 10 శాతం చెల్లిస్తారు. ఇదో లిమిటెడ్ ప్లాన్.
ప్రీమియం టర్మ్, వెయిటింగ్ పీరియడ్ తర్వాత ఏటా ఆదాయం వస్తుంది. రెగ్యులర్ ఆదాయం వద్దనుకుంటే ఫ్లెక్సీ విధానం ఎంచుకునే వెసులుబాటు ఉంటుంది. తద్వారా చక్రవడ్డీ ప్రయోజనం లభిస్తుంది. పాలసీ ప్రారంభమైన ఏడాది నుంచి జీవించి ఉన్నంత వరకు ఇన్సూరెన్స్ కవరేజీ లభిస్తుంది. ప్రీమియం చెల్లించే కాలానికి రూ.1000కు రూ.40 చొప్పున గ్యారెంటీ అడిషన్స్ ఉంటుంది. 90 రోజుల చిన్నారుల నుంచి 65 ఏళ్ల వృద్ధుల వరకు ఎవ రైనా ఈ పాలసీలో చేరొచ్చు. వివిధ రైడర్లను ఎంచుకోవచ్చు. రుణసదుపాయం కూడా ఉంది.

అర్హులు.. ప్రీమియం వివరాలు..

ఈ పాలసీ ప్రవేశ వయసు 90 రోజులు. గరిష్ఠ వయసు 65 సంవత్సరాలుగా ఉంది. పాలసీ చెల్లింపునకు గరిష్ఠ వయసు 75 సంవత్సరాలు. 5 ఏళ్ల నుంచి 16 ఏళ్ల వరకు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. కనీసం బీమా మొత్తం రూ.5 లక్షలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎంచుకున్న టెన్యూర్ ను బట్టి వెయిటింగ్ పీరియడ్ ఉంటుంది. ఐదేళ్లు ప్రీమియం చెల్లింపు వ్యవధి ఎంచుకుంటే 5 సంవత్సరాలు వెయిట్ చేయాల్సి ఉంటుంది. అదే 6 సంవత్సరాలు ఎంచుకుంటే 4 సంవత్సరాలు వెయిట్ చేయాలి. 7 సంవత్సరాలు ఎంచుకుంటే 3 సంవత్సరాలు, ఇలా 8-16 సంవత్సరాలు ప్రీమియం చెల్లింపు వ్యవధి ఎంచుకుంటే 2 ఏళ్ల పాటు వెయిట్ చేయాల్సి ఉంటుంది. వెయిటింగ్ పీరియడ్ తర్వాత ఎల్ఐసీ నుంచి బీమా హామీ మొత్తంలో ఏటా 10 శాతం చొప్పున జీవితాంతం ఆదాయం పొందొచ్చు. జీవించి ఉన్నంతకాలం ఇన్సూరెన్స్ హామీ ఉంటుంది. బెనిఫిట్స్... ఈ ప్లాన్‌లో రెండు రకాల ఆప్షన్లు ఉంటాయి. ఒకటి రెగ్యులర్ ఆదాయం. రెండోది ఫ్లెక్సీ ఆదాయం. మొదటి ఆప్షన్ ఎంచుకుంటే ఏటా చివర్లో బీమా హామీ మొత్తం నుంచి 10 శాతం ఆదాయం వస్తుంది. అదే ఆప్షన్-2 ఎంచుకుంటే.. బీమా మొత్తంలో 10 శాతం ప్రతిఫలం అందుతుంది. ఈ మొత్తం ఎల్ఐసీ వద్దనే ఉంచితే 5.5 శాతం చొప్పున చక్రవడ్డీ జమ అవుతుంది. కావాలంటే జమ అయిన మొత్తం నుంచి 75 శాతం ఉపసంహరించుకోవచ్చు. ఒకవేళ పాలసీదారుడు మరణిస్తే జమ అయిన మొత్తం, డెత్ బెనిఫిట్స్‌ను నామినీకి చెల్లిస్తారు. పాలసీదారుడు అకాల మరణం చెందితే డెత్ బీమా మొత్తం గ్యారెంటీడ్ అడిషన్స్‌ను వస్తాయి. డెత్ బీమా మొత్తం లేదా వార్షిక ప్రీమియానికి 7 రెట్లు ఏది ఎక్కువైతే ఆ మొత్తాన్ని నామినీకి చెల్లిస్తుంది. పాలసీ చెల్లింపు కాలవ్యవధికి ప్రతి రూ.1000లకు రూ.40 చొప్పున గ్యారెంటీ అడిషన్స్ కింద చెల్లిస్తామని ఎల్ఐసీ హామీ ఇస్తోంది. ఈ పాలసీకి రైడర్లను సైతం యాడ్ చేసుకునే సదుపాయం ఉంది. ఎల్ఐసీ యాక్సిడెంటల్ డెత్, డిజెబిలిటీ బెన్‌ఫిట్ రైడర్, ఎల్ఐసీ యాక్సిడెంట్ బెన్‌ఫిట్ రైడర్, ఎల్ఐసీ న్యూటర్మ్ అస్యూరెన్స్ రైడర్, ఎల్ఐసీ న్యూ క్రిటికల్ ఇల్‌నెస్ బెన్‌ఫిట్ రైడర్, ఎల్ఐసీ ప్రీమియం వెయివర్ బెన్‌ఫిట్ రైడర్‌ను ఈ పాలసీకి యాడ్ చేసుకోవచ్చు.

ప్రీమియం

ఈ పాలసీ తీసుకోవాలంటే కనీస బీమా మొత్తం రూ.5 లక్షలు తీసుకోవాలి. ఆపై ఎంత మొత్తమైనా హామీ మొత్తంగా ఎంచుకోవచ్చు. 30 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి ఐదేళ్ల ప్రీమియం చెల్లింపు ఆప్షన్ ఎంచుకుంటే ఏటా రూ.2.17 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అదే వ్యక్తి 8 ఏళ్ల ప్రీమియం ఆప్షన్ ఎంచుకుంటే.. రూ.1.43 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. 16 ఏళ్ల ప్రీమియం టర్మ్ ఎంచుకుంటే.. ఏడాదికి రూ.58 వేలు చెల్లించాల్సి ఉంటుంది. వయసును బట్టి ప్రీమియం మారుతూ ఉంటుంది. అలాగే, ప్రీమియం చెల్లించే వ్యవధి పెరిగితే చెల్లించాల్సిన మొత్తం తగ్గుతుంది.
ఉదాహరణకు 25 ఏళ్ల వయసు ఉన్న వ్యక్తి 12 ఏళ్ల ప్రీమియం టర్మ్‌కు రూ.10 లక్షల కనీస హామీ మొత్తంపై పాలసీ తీసుకున్నాడు అనుకుందాం. ఏటా రూ.86,800 ప్రీమియం చెల్లించాల్సి వస్తుంది. 12 ఏళ్ల టర్మ్ అంటే 36 ఏళ్లు వయసు వచ్చే వరకు ఈ మొత్తం చెల్లించాలి. రెండేళ్ల వెయిటింగ్ పీరియడ్ తర్వాత అంటే 38 ఏట నుంచి రెగ్యులర్ ఆదాయం మొదలవుతుంది. బీమా మొత్తంలో 10 శాతం లక్ష రూపాయల చొప్పున ఏటా ఆదాయం లభిస్తుంది. అదే రెండో ఆప్షన్ ఎంచుకుంటే.. ఫ్లెక్సీ ఆదాయం కింద ఆ మరుసటి ఏడాది 5.5 శాతం వడ్డీ జమ అవుతుంది అంటే.. 1.05 లక్షలు అవుతుంది. ఆపై ఏటా జమ అయ్యే మొత్తంపై 5.5 శాతం చొప్పున వడ్డీ ఆదాయం లభిస్తుంది. వయసు 60 సంవత్సరా లు వచ్చే సరికి రూ.22 లక్షలు రెగ్యులర్ ఆదాయం వస్తుంది. అదే ఫ్లెక్సీ ఆప్షన్ ఎంచు కుంటే.. రూ.22 లక్షలతో పాటు చక్రవడ్డీ రూపంలో వచ్చిన మొత్తంతో కలిపి రూ.43.11 లక్షలు సమకూరుతుంది.







## భారతీయులు ఎగిరిగంతేసే శుభవార్త..




అమెరికాలో ఉద్యోగార్థులకు హెచ్-1 బీ వీసా తప్పనిసరి. ఈ వీసా హోల్డర్లు తిరిగి రెన్యువల్ చేసుకోవాలంటే తమ తమ దేశాలకు వెళ్లాల్సి వస్తుంది. ఇకపై ఆ అవసరం లేకుండా అమెరికాలోనే రెన్యువల్‌కి దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుంది. ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ఈ విధానాన్ని అమలులోకి తీసుకు వస్తోంది అమెరికా. డిసెంబరు నుంచి మొదలయ్యే ప్రాజెక్ట్.. 3 నెలల పాటు అమల్లో ఉంటుందని అధికారులు తెలిపారు.
హెచ్-1బీ వీసా పునరుద్ధరణ విధానాన్ని మరింత సులభతరం చేసేలా జో బైడెన్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. కొన్ని కేటగిరీల హెచ్-1బీ వీసాలను దేశీయంగానే రెన్యువల్ చేసుకునేలా మూడు నెల కాలానికి ఓ పైలట్ ప్రోగ్రామ్‌ను డిసెంబరు నుంచి ప్రారంభించనుంది. ఇది మూడు నెలల పాటు అందుబాటులో ఉంటుందని వీసా సేవల డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీ జూలీ స్టఫ్ట్ వెల్లడించారు. ఈ ప్రోగ్రామ్ కింద తొలుత 20 వేల మందికి వీసా రెన్యువల్ చేయనున్నారు. సరికొత్త విధానం వల్ల భారతీయులకు భారీగా ప్రయోజనం కలగనుంది.
ఓ ఇంటర్వ్యూలో స్టఫ్ట్ మాట్లాడుతూ.. 'భారత్‌లో అమెరికా వీసాలకు భారీ డిమాండ్ ఉంది... భారతీయులకు వీలైనంత త్వరగా వీసా అపాయింట్‌మెంట్‌లు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం.. అందులో ఒకటి దేశీయ వీసా రెన్యువల్ ప్రోగ్రామ్.. ప్రస్తుతానికి దీన్ని పైలట్‌గా ప్రారంభిస్తాం. డిసెంబరు నుంచి మూడు నెలల పాటు అమెరికాలోని హెచ్-1బీ వీసాదారులు.. తమ దేశానికి వెళ్లకుండానే వీసాలను రెన్యువల్ చేసుకోవచ్చు.. పైలట్ ప్రోగ్రామ్ కింద 20 వేల మందికి వీసాలను ఇక్కడే రెన్యువల్ చేస్తాం.. వృత్తి నిపుణుల్లో మెజార్టీ భాగం భారతీయులే ఉంటారు. క్రమక్రమంగా ఈ ప్రోగ్రామ్‌ను విస్తరిస్తాం' అని జూలీ వెల్లడించారు.
పైలట్ ప్రోగ్రామ్ వల్ల భారతీయులే అధిక ప్రయోజనం పొందుతారని తాము విశ్వసిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. "ఈ సౌకర్యంతో భారతీయులు వీసా అపాయింట్‌మెంట్ కోసం భారత్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. అంతేగాకుండా భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయాలు కూడా కొత్త దరఖాస్తులపై దృష్టిపెట్టొచ్చు" అని జూలీ పేర్కొన్నారు. త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు వెలువరిస్తామన్నారు. మొదటి విడతలో ఎవరు అర్హులు? ఎలా దరఖాస్తు చేసుకోవాలి? అన్న వివరాలను వెల్లడిస్తామని ఆమె తెలిపారు.



'దాదాపు 20 సంవత్సరాలుగా ఉపయోగించని ఇప్పటికే ఉన్న నిబంధన. ఇవి వర్క్ వీసాలు.. అమెరికాలో దీర్ఘకాలికంగా నివసిస్తున్నప్పటికీ విదేశాలకు తిరిగి వెళ్లకుండా వారి వీసాను పునరుద్ధరించాలనుకునే వ్యక్తుల కోసం ఉద్దేశించబడింది' అని అన్నారు. ప్రస్తుతానికి హెచ్-1బీ కేటగిరీ వర్క్ వీసాలకు మాత్రమే దీనిని అమల్లోకి తీసుకొస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, కొంతకాలం నుంచి ఈ ప్రోగ్రామ్‌ను ప్రారంభించేందుకు కసరత్తు చేస్తుండగా.. ఈ ఏడాదిలో జూన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భంగా బైడెన్ యంత్రాంగం అధికారిక ప్రకటన చేసింది. రొనాల్డ్ రీగన్ సెంటర్ వద్ద భారత సంతతి ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన సందర్భంగా దీనిపై మోదీ చేసిన సంయుక్త ప్రకటన భారతీయుల్లో ఉత్సాహాన్ని నింపింది. కాగా, అమెరికాలోని సంస్థలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు హెచ్-1బీ వీసా అవకాశం కల్పిస్తుంది. అమెరికాలో ఈ వీసాలను కలిగి ఉన్న వృత్తి నిపుణుల్లో భారతీయులే అధికం. గతంలో హెచ్-1బీ వీసాదారులు రెన్యువల్ లేదా స్టాంపింగ్ కోసం తమ దేశానికి వెళ్లాల్సిన అవసరం ఉండేది కాదు. 2004 వరకు అమల్లో ఉండగా.. ఆ ఏడాది ఈ విధానంలో మార్పులు చేశారు. రెన్యువల్ కోసం హెచ్-1బీ వీసా ఉన్నవారు స్వదేశానికి వచ్చి, అక్కడి యూఎస్ కాన్సులేట్ కార్యాలయాల్లో ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. కానీ, కొన్ని సందర్భాల్లో నెల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఈ నేపథ్యంలో అలాంటి వారికి ప్రయోజనం చేకూర్చేలా ఈ డొమెస్టిక్ వర్క్ వీసా రెన్యువల్ ప్రోగ్రామ్‌ను అమెరికా అందుబాటులోకి తీసుకొస్తోంది. ఆసియా అమెరికన్లు, స్థానిక హవాయిలు పసిఫిక్ దీవుల సలహా కమిషన్ చీఫ్ భుటోరియా చేసిన సిఫార్సులను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆమోదించారు. 'అమెరికాలో వీసా స్టాంపింగ్ కోసం కమిషన్‌పై ఇమ్మిగ్రేషన్ సబ్-కమిటీల తరపున నేను సమర్పించిన సిఫార్సును ఎట్టకేలకు అమలు చేయడం పట్ల సంతోషిస్తున్నాను.. ఇది అంతిమంగా పది లక్షల మంది హోల్డర్లపై ప్రభావం చూపుతుంది.. వీరిలో గణనీయమైన సంఖ్యలో భారతీయులు ఉన్నారు' అని భుటోరియా చెప్పారు.
భారతీయులకు వీసాలు జారీ చేయడంలో అమెరికా రికార్డు క్రియేట్ చేసింది. గతేడాది భారతీయ విద్యార్థులకు అత్యధిక వీసాలు జారీ చేసిన దేశంగా నిలిచింది. 2022లో ఇండియన్ స్టూడెంట్స్ కి 1,40,000 వీసాలు జారీ చేసింది. దీనికి తోడు వీసా అపాయింట్మెంట్ వెయిటింగ్ టైంను తగ్గించడానికి యూఎస్ చర్యలు తీసుకుంటోంది. భారత్‌తో దౌత్యపర సంబంధాలు పెంపొందిం చుకునేందుకు అధ్యక్షుడు జో బైడెన్ చేస్తున్న కృషిలో భాగంగా వీసాల జారీలో ఇండియాకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు అక్కడి అధికారులు తెలిపారు.


## అమెరికా ఆస్పత్రులపై సైబర్ దాడులు.. వైద్య సేవలకు తీవ్ర అంతరాయం

ఆధునిక సాంకేతికత వల్ల ఎంత ఉపయోగం ఉందో.. నష్టాలు కూడా అంతలాగే ఉన్నాయి. టెక్నాలజీని దుర్వినియోగం చేస్తూ పలువురు సైబర్ దాడులకు పాల్పడుతున్నారు. ఎంత పటిష్టంగా రక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేసుకున్నా.. హ్యాకర్లు మాత్రం అంతేస్థాయిలో విరుచుకుపడుతున్నారు. బ్యాంకింగ్, రక్షణ, రవాణా వ్యవస్థలను కూడా సైబర్ నేరగాళ్లు స్తంభింపజేస్తున్న ఘటనలు ఉన్నాయి. కంప్యూటర్లను హ్యాక్ చేసి మొత్తం సమాచారాన్ని తస్కరిస్తుంటారు. తాజాగా, అమెరికాలోని పలు ఆస్పత్రులపై రాన్‌సమ్ వేర్ దాడులు జరిగాయి.
అమెరికాలో సైబర్ నేరగాళ్లు థ్యాంక్స్‌గివింగ్ సెలవు రోజున రెచ్చిపోయాయి. పలు రాష్ట్రాల్లోని ఆస్పత్రులపై సైబర్ దాడులకు పాల్పడ్డారు. వెబ్‌సైట్‌లను హ్యాక్ చేయడంతో అత్యవసర వైద్య సేవలు, ఇతర సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. టెక్సాస్, న్యూ జెర్సీ, న్యూ మెక్సికో, ఓక్లహామాల్లోని 30 ఆసుపత్రుల్లో అర్డెంట్ హెల్త్ సంస్థ వైద్య సేవలను అందజేస్తోంది. ఈ సంస్థ సేవలు కొనసాగిస్తోన్న ఆస్పత్రుల్లోని మెడికల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్ సోమవారం హ్యాకింగ్‌కు గురైంది. ఈ నేపథ్యంలో క్లినికల్, ఫైనాన్షియల్ ఆపరేషన్స్ నిలిచిపోయాయి. అలాగే, అత్యవసర విభాగాల్లోని రోగులను వేరే ఆస్పత్రులకు తరలించారు. సైబర్ దాడులపై స్పందించిన ఆర్డెంట్. సాఫ్ట్‌వేర్ సేవల్ని పునరుద్ధరించడానికి తమ సాంకేతిక నిపుణులు ప్రయత్నిస్తున్నారని పేర్కొంది. ఓక్లహామాలోని హిల్‌క్రెస్ట్ హెల్త్‌కేర్, న్యూ మెక్సికోలోని లవ్‌లేస్ హెల్త్, టెక్సాస్‌లోని యుటి హెల్త్‌లు సైబర్ దాడులకు ప్రభావితమైన వాటిలో ఉన్నాయి. రోగుల ఆరోగ్య సంరక్షణ రికార్డులను



ట్రాక్ చేసే కంప్యూటర్ ప్రోగ్రామ్‌లను సైబర్ దాడి ప్రభావితం చేసిందని హాస్పిటల్ అధికారులు చెప్పారు. ఈ దాడి తమ నెట్‌వర్క్‌ను ఆఫ్‌లైన్‌లోకి తీసుకువెళ్లిందని ఆర్డెంట్ తన ప్రకటనలో తెలిపింది. దీనిపై థర్డ్-పార్టీ ఫోరెన్సిక్, ఇంటెలిజెన్స్, దర్యాప్తు అధికారులకు నివేదించినట్లు కంపెనీ పేర్కొంది. హెల్త్‌కేర్ ప్రొవైడర్ల కార్యకలాపాలకు అంతరాయం కలిగించే రాన్‌సమ్‌వేర్ దాడులు సర్వసాధారణం అవుతున్నాయి. సైబర్ సెక్యూరిటీ కంపెనీ ఎమ్సిసాఫ్ట్ నిపుణుడు బ్రెట్ కాలో మాట్లాడుతూ.. ఈ ఏడాది అమెరికాలో కనీసం 35 దాడులు జరిగాయని చెప్పారు. డ్యూటీలో తక్కువ మంది భద్రతా సిబ్బంది ఉన్నారని హ్యాకర్లు విశ్వసించినప్పుడు సాధారణంగా సెలవు కాలాల్లో దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## కరోనాకు వాడిన ఆ వ్యాక్సిన్‌పై సంచలనాలు వెలుగులోకి..



కోవిడ్-19కు విరుగుడుగా రూపొందించిన ఫైజర్ వ్యాక్సిన్ తీవ్రమైన దుష్ప్రభావాలు కలిగిస్తున్నట్లు పరిశోధనలో తేలింది. ఆ వ్యాక్సిన్‌ను రూపొందించిన అమెరికాకు చెందిన కంపెనీ.. కోర్టులో ఓడిపోయింది. సైడ్ ఎఫెక్ట్స్‌కు సంబంధించిన వివరాలను బహిర్గతం చేయాలని న్యాయస్థానం ఆదేశించినట్లు సమాచారం. ఫైజర్ వ్యాక్సిన్ 88 శాతం సైడ్ ఎఫెక్ట్స్ కలిగిస్తోందని.. దీని కారణంగా ఇప్పటికే 12 వందల మంది ప్రాణాలు కోల్పోయారని 9 పేజీలతో ఓ నివేదిక వెలువడినట్లు తెలుస్తోంది. కోవిడ్-19కు విరుగుడుగా రూపొందించిన ఫైజర్ వ్యాక్సిన్‌కు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ వ్యాక్సిన్ కారణంగా విపరీతమైన సైడ్ ఎఫెక్ట్‌లు ఉన్నట్లు ఆరోపణలు ఉండగా.. పరిశోధనలో అది వాస్తవమేనని తేలింది. ఈ వ్యాక్సిన్ తీసుకున్న 46,000 మందిని పరీక్షించగా.. 42,000 మందిలో సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నట్లు తేలింది. సైడ్ ఎఫెక్ట్స్‌తో 1200 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. వెయ్యికి పైగా దుష్ప్రభావాలు ఉన్నట్లు సమాచారం. ఫైజర్ వ్యాక్సిన్ తీసుకున్న వారిలో 88 శాతం సైడ్ ఎఫెక్ట్స్ ముప్పు ఉన్నట్లు వార్తలు వెలువడటం ఆందోళనకు గురిచేస్తోంది. అమెరికాకు చెందిన కంపెనీ ఫైజర్ వ్యాక్సిన్‌ను తయారు చేసింది. ప్రపంచంలో 150కి పైగా దేశాల్లో ఈ వ్యాక్సిన్‌ను పంపిణీ చేశారు. భారతీయులు కొద్ది మంది ఈ వ్యాక్సిన్‌ను తీసుకొన్నారు. ఫైజర్ వ్యాక్సిన్ సైడ్ ఎఫెక్ట్స్ వార్తలు భగ్గుమనడంతో.. భారత్‌లో విరివిగా ఉపయోగించిన కొవిషీల్డ్ కొవాక్సిన్ వ్యాక్సిన్లను కూడా పరీక్షించాలనే డిమాండ్ వినిపిస్తోంది. కార్డియోమయోపతి, తీవ్రమైన శ్వాసకోశ వైఫల్యం, ఇంజెక్షన్ సైట్ వాస్కులైటిస్, మూర్ఛలు, అలోపేసియా అరేటా, అనాఫిలాక్టిక్ షాక్, ప్రెగ్నెన్సీ అనాఫిలాక్సిస్, అప్లాస్టిక్ అనీమియా, థ్రోంబోసిస్, అరిథ్మియాస్, ఆర్థరైటిస్, ఉబ్బసం, బ్రోంకోస్పాస్మ్, గుండెపోటు, గుండె వైఫల్యం, ఛాతీ అసౌకర్యం, క్రానిక్ కటానియస్ లూపస్ డెర్మటైటిస్, మధుమేహం వరిసెల్లా జోస్టర్ వాపు, ఎంబాలిక్ సెరిబ్రల్ ఇన్‌ఫార్క్షన్, ఎండోక్రైన్ డిజార్డర్, ప్రురిటస్, ఫేసియల్ పారాలైసిస్, జెనిటల్ హెర్ప్స్, సెర్విసైటిస్, లూపస్ సిస్టిటిస్, లూపస్ ఎన్సెఫాలిటిస్, మల్టిపుల్ సిలోరిసిస్, తదితరాలు ఉన్నాయి.



# రాజు వెడ్స్ రాంబాయి

# 99లకే టిక్కెట్

టాలీవుడ్ నుంచి రాబోతున్న తాజా చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. ఈ సినిమా శుక్రవారం 21నప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ మూవీపై బంపరాఫర్‌ని ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమా టికెట్ ధరను తగ్గించినట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో సింగిల్ థియేటర్‌లలో ఈ చిత్రం రూ.99లకే అందుబాటులో ఉండబోతుండగా.. మల్టీప్లెక్స్‌లలో రూ.105గా నిర్ణయించినట్లు చిత్రబృందం తెలిపింది. తెలంగాణ రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రంలో అఖిల్, తేజస్విని జంటగా నటిస్తుండగా..

సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాను వేణు వుడుగుల నిర్మిస్తుండగా.. బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.




# నేడు థియేటర్లలోకి

## అల్లరి నరేశ్ 12ఎ రైల్వే కాలనీ

టాలీవుడ్ యాక్టర్ అల్లరి నరేశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న థ్రిల్లర్ ప్రాజెక్ట్ '12ఎ రైల్వే కాలనీ'. నాని కాసరగడ్డ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో డాక్టర్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ చిత్రం 21న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అల్లరి నరేశ్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది.కాగా ఈ సస్పెన్స్ థ్రిల్లర్ ఇంకా థియేటర్లలోకి రాకముందే ఓటీటీ పార్ట్‌నర్‌ను ఫిక్స్ చేసుకుంది. ఈ

మూవీ ఓటీటీ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియో భారీ మొత్తానికి దక్కించుకున్నట్టు టాలీవుడ్ సర్కిల్ సమాచారం. థియాట్రికల్ రన్ తర్వాత మేకర్స్ ఓటీటీ రిలీజ్ డేట్‌పై క్లారిటీ ఇవ్వనున్నారు.12ఎ రైల్వే కాలనీలో సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్న ఈ మూవీకి 'పొలిమేర', 'పొలిమేర 2' ఫేం డాక్టర్ అనిల్‌విశ్వనాథ్ కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు సమకూరుస్తున్నారు. క్కువగా కామెడీ సినిమాలెందుకు చేయడం లేదని ప్రమోషన్స్‌లో అల్లరి నరేశ్‌ను ప్రశ్నించగా .. దీనికి అల్లరి నరేశ్ స్పందిస్తూ.. కామెడీ సినిమాలు తీయాలంటే ఇప్పుడు చాలా కష్టతరమైన పరిస్థితులు ఉన్నాయి. మేం ఒకవేళ ఇప్పుడు కితకితలు చేస్తే.. బాడీ షేమింగ్‌తో సినిమాను పక్కన పెట్టేస్తారు. ఇప్పుడు కొన్ని విషయాలు చాలా సున్నితంగా మారాయి. కొంతమంది మనోభావాలు దెబ్బతినే అవకాశముంది. ఈ రోజుల్లో మనం కలర్, బరువుతోపాటు ఇతర సున్నిత అంశాలపై మాట్లాడకూడదన్నాడు.

# కళ్యాణి ప్రియదర్శి కొత్త చిత్రం ప్రారంభం

కళ్యాణీ ప్రియదర్శన్ ఇవాళ మలయాళ చిత్ర సీమలో స్టార్ హీరోయిన్. అగ్ర కథానాయకుల సినిమాలను మించి పోయి... ఆమె నటించిన 'లోకా' పార్ట్ వన్ మూడు వందల కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసింది. దీంతో ఒక్కసారిగా సెట్స్ మీద ఉన్న ఆమె సినిమాలకు క్రేజ్ పెరిగిపోయింది. ప్రస్తుతం కార్తీ సరసన 'మార్షల్' సినిమాలోనూ, 'జయం' రవి 'జీనీ'లోనూ ఆమె నటిస్తోంది. అలానే 'లోకా' మూవీ సక్సెస్ తర్వాత కళ్యాణీ ప్రియదర్శన్ తో సినిమా తీయడానికి చాలామంది మేకర్స్ తహతహలాడుతున్నారు.

ఇదిలా ఉంటే... పొటెన్షియల్ స్టూడియోస్ సంస్థ తన ఏడో సినిమాను కళ్యాణ్ ప్రియదర్శన్ తో మొదలు



పెట్టింది. గతంలో 'మాయ, మానగరం, మాన్ స్టర్, తానక్కరన్, ఇరుగపాత్రు, బ్లాక్' వంటి విజయవంతమైన సినిమాలను ఈ నిర్మాణ సంస్థ రూపొందించింది. ఈ సినిమాలో 'నాన్ మహానల్లా' ఫేమ్ దేవదర్శిని, వినోద్ కిషన్ కీలక పాత్రలు పోషించబోతున్నారు. ఈ మూవీతో ధీరవియం ఎస్.ఎన్. దర్శకుడిగా పరిచయం

అవుతున్నాడు. ప్రవీణ్ భాస్కర్, శ్రీకుమార్ దీనికి దర్శకుడితో కలిసి స్క్రీన్ ప్లే, సంభాషణలు అందిస్తున్నారు. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తుండగా, గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు.ఎస్.ఆర్. ప్రకాష్ బాబు, ఎస్.ఆర్. ప్రభు, పి. గోపీనాథ్, తంగప్రభహరన్ ఆర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ చెన్నైలో పూజా కార్యక్రమాలతో బుధవారం ప్రారంభమైంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.

# రజనీకి హెచ్‌టి అత్యున్నత గౌరవం



50 ఏళ్ల సినీ ప్రస్థానంపై ఫ్రంట్ పేజీలో ఫోటోఅగ్ర కథానాయకుడు రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ ఆంగ్ల పత్రిక హిందుస్థాన్ టైమ్స్ ఫ్రంట్ పేజీలో ఆయన ఫొటోను ముద్రించారు. ఈ పత్రిక స్థాపించిన వందేళ్లలో ఇలా ఒక పేజీ మొత్తం హీరో ఫొటోను ముద్రించడం తొలిసారి కావడం విశేషం. రజనీకాంత్ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హిందుస్థాన్ టైమ్స్ తలైవాను ఇలా గౌరవించింది. సినీ ఇండస్ట్రీని ఎంతో ప్రభావితం చేసిన వ్యక్తికి ఇలాంటి గౌరవాన్ని కల్పించడం ఆనందంగా ఉందని పత్రిక పేర్కొంది. నవంబర్ 19న పేపర్‌లో రజనీ ఫొటో చూసి పాఠకులు ఆశ్చర్యపోయారు. ఇది ఆయనకు ఇచ్చిన గొప్ప గౌరవం అంటూ ఆనందం వ్యక్తంచేశారు. దీనిపై రజనీకాంత్ కూడా స్పందించారు. అద్భుతమైన సర్‌ప్రైజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన హృదయం ఆనందంతో నిండిపోయిందన్నారు. తనపై చూపుతోన్న ప్రేమాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

1975లో 'అపూర్వ రాగంగళ్'తో సినీ రంగప్రవేశం చేసిన రజనీకాంత్ ఎన్నో హిట్ సినిమాల్లో నటించి తన స్టైల్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. ఈ నెలలో గోవా వేదికగా జరగనున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి - 2025) ముగింపు వేడుకల్లో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు.



# ఎఐ మార్ఫింగ్ ఫోటోలతో నష్టం

ఆందోళన వ్యక్తం చేసిన నటి కీర్తి సురేశ్ తన పేరుతో ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ అవుతున్న ఎఐ మార్ఫింగ్ చిత్రాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా రూపొందించబడిన ఈ నకిలీ ఫోటోలు తనను మానసికంగా బాధిస్తున్నాయని కీర్తి తెలిపింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.మార్ఫింగ్ చిత్రాలు నా మనసుకి చాలా బాధ కలిగించడమే కాకుండా.. చాలా విసుగు పుట్టిస్తున్నాయి. ఈ కృత్రిమ మేధస్సుతో క్రియేట్ నకిలీ చిత్రాలు ఎంత నమ్మేలా ఉన్నాయంటే వాటిని చూసినప్పుడు నిజంగానే నేను అలా ఫోజు ఇచ్చానా? అని తనకు తాను ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చిందని కీర్తి పేర్కొన్నారు. ఇది ఎఐ సాంకేతికత ఎంత ప్రమాదకరంగా మారిందో తెలియజేస్తుందని కీర్తి తెలిపారు. ఎఐ సాంకేతికత సామర్థ్యాలు నానాటికీ పెరుగుతున్నాయని వీటిని నియంత్రించడం కష్టంగా మారుతోందని కీర్తి సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ అనుమతి లేకుండా తమ ఇమేజ్‌లను దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని. ఈ సమస్య కేవలం సినీ పరిశ్రమకు మాత్రమే పరిమితం కాలేదని సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ఉండే ఎవరికైనా ఇది ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని కీర్తి హెచ్చరించారు. ఇక కీర్తి సురేష్ ఆవేదనకు మద్దతుగా నటి ఆండ్రియా జెరెమియా కూడా ఎఐ వల్ల కలిగే నష్టాల గురించి మాట్లాడారు. నటులకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఎఐ సమస్యగా మారుతోంది. రష్మిక మందన్న, సమంత వంటి పలువురు నటీమణులు కూడా ఇలాంటి డీప్‌ఫేక్ లేదా మార్ఫింగ్ చిత్రాల బారిన పడ్డారు. ఇప్పుడు కీర్తి సురేష్ కూడా దీనిపై గళం విప్పడం, ఎఐ దుర్వినియోగం పై మరింత కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

-----

# చిరాకు పుట్టిస్తున్న ప్రీరిలీజ్ ఈవెంట్లు

**అవసరానికి మించి పొగడ్తలు అవసరమా నటుడు, దర్శకుడు రవిబాబు**



తనకు సినిమాలు మార్కెటింగ్ చేసుకోవడం రాదని నటుడు, దర్శకుడు రవిబాబు తెలిపారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లు చిరాకు తెప్పిస్తాయన్నారు. అలాంటి ఈవెంట్‌లు పెట్టి నటీనటులను అవసరానికి మించి పొగుడుతూనే ఉంటారని అలా ఎందుకు చేస్తారో ఇప్పటికీ తనకు అర్థం కాదన్నారు. అందుకే తాను ఈవెంట్‌లకు రానని చెప్పారు.కొన్ని సినిమాల్లో నన్ను విలన్‌గా చూసినవారు ఇప్పటికీ నేను ఎదురుగా కనిపిస్తే భయంతో వెళ్లిపోతున్నారు. సినిమాలు ప్రేక్షకులపై అంతగా ప్రభావం చూపుతాయి. అందుకే సున్నితమైన అంశాలను తెరకెక్కించేటప్పుడు మరింత జాగ్రత్త వహించాలని రవిబాబు చెప్పారు. తనకు మార్కెటింగ్ చేసుకోవడం తెలియదని దర్శకుడు రవిబాబు అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. హాస్యం కూడా ప్రాంతాన్ని బట్టి మారుతుందన్నారు. అందుకే తాను ఎక్కువగా విజువల్స్‌కు ప్రాధాన్యం ఉండేలా చూస్తానన్నారు.'అవును సినిమాలో ఆ హీరోయిన్ పెద్ద ఇబ్బందుల్లో పడుతుంది. దాన్ని విజువల్‌గా ఎలా చూపించాలి అని ఆలోచించి.. ఏనుగు పెద్ద జంతువు కాబట్టి ఏనుగంత ప్రాబ్లమ్‌లో హీరోయిన్ ఉంది అని చెప్పడం కోసం పోస్టర్ చేయించా. ఆ పోస్టర్ చూసి ఒక వ్యక్తి నాకు ఫోన్ చేసి తిట్టాడు. ఏనుగు ఉందని పిల్లల్ని తీసుకొని సినిమాకు వెళ్తే సినిమాలో ఏనుగు లేదన్నాడు. ఆయనకు సారీ చెప్పి పెట్టేశాను.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,